
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 26, జనవరి 2026 16 పేజీలు






# ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధం

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి, జనవరి 25
16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని

# యాదగిరి గుట్టలో వైభవంగా.. రథ సప్తమి వేడుకలు

## సూర్యప్రభ వాహనంపై తిరువీధిలో ఊరేగిన శ్రీ లక్ష్మీనరసింహుడు



**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త** : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో రథసప్తమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. .రథసప్తమి వేడుకల్లో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ లక్ష్మీ నరసింహుడిని సూర్యప్రభ వాహనం పై ఆలయ తీరుమాడ వీధుల్లో ఆలయ అర్చకులు ఊరేగించారు, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు ఇతర అర్చక బృందం వేదమంత్రోచ్చారణలు చేస్తూ ఉండగా ఆలయ తూర్పు రాజా గోపురం ముందు సూర్యప్రభ వాహనంపై స్వామివారిని అధిష్టింపజేసి చతుర్వేద పారాయణం చేశారు. రథసప్తమి విశిష్టతనుఅర్చకులు భక్తులకు తెలిపారు

2 లో..



2 లో..

# గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

**పోలీస్ పరేడ్ గ్రౌండ్ సిద్ధం**

**ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ**

**వివిధ స్టాల్స్ ఏర్పాటు**

**సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ సిద్ధమైంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం గా 1950 జనవరి 26 నుండి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ముస్తాబ్ అయ్యాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పర్యట గ్రౌండ్లో ఉదయం 9 గంటలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అంతకుముందు జాతీయ పతాకమునకు పోలీసు వారిచే వందన సమర్పణ జరుగుతుంది.



2 లో..

# వైన్ షాపుల సిండికేట్ దందా

**అడ్డగూడూరులో అక్రమ మద్యం సామ్రాజ్యం**

**మద్యం బాటిళ్లపై వైన్స్ స్టిక్కర్లు**

**ప్రత్యేక కౌంటర్ తో అధిక ధరల వసూలు**

**ప్రైవేట్ సిబ్బందితో 'రైడింగ్'ల పేరుతో బెదిరింపులు**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ**

అడ్డగూడూరు, జనవరి 25 (ప్రభాతవార్త)

అక్రమ మద్యం విక్రయాలకు అడ్డగూడూరు మండలం కేంద్రంగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పట్టణ కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపుల యజమానులు పరస్పర ఒప్పందాలు కుదుర్చుకుని సిండికేట్గా మారి, మద్యం వ్యాపారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మూడు బీర్లు, ఆరు ఫుల్ బాటిళ్లుగా పరిమితి పెట్టి సరఫరా చేస్తూ, ఓ వైన్స్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి మండలంలోని 17 గ్రామాల్లో గల బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. వినియోగదారునికి పలానా బ్రాండ్ బీరు, విస్కీ కావాలంటే మద్యం షాపులు అందుబాటులో ఉండదు కానీ

# యాదగిరిగుట్టలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

వాహన సేవలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి,ఆలయ అనువంశిక ధర్మ కర్త నరసింహ మూర్తి, ఆలయ డిప్యూటీ ఈఓ ధోర్బల భాస్కర్ శర్మ,ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు. రాత్రి ఆలయ మాడ వీధుల్లో బంగారు రథంలో లక్ష్మీ నరసింహుడిని ఊరేగించారు.

**పెరిగిన భక్తుల రద్దీ :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానంలో ఆదివారం రథసప్తమి సెలవును పురస్కరించుకొని భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు క్యూలైన్లు, ప్రసాద విక్రయ శాల, ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపీ క్యూ లైన్లు, మండ పాలు, అన్ని భక్తులతో నిండిపోయాయి. స్వామి అమ్మవార్ల ను దర్శ నానికి సుమారు నాలుగు గంటల సమయం పడు తుందని భక్తులు తెలిపారు. దేవస్థానం లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వామి అమ్మ వార్లను సుమారు 30వేల మంది దర్శించు కున్నారు. భక్తులకు ఆలయం అధికా రులు ఎటువంటి తొక్కిసలాట జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకో వడానికి భక్తులు ఉదయం నుంచే క్యూ లో నిలుచు న్నారు. భక్తులు అధిక సంఖ్య లో రావడం చేత తులసి కాటేజీ లోని వసతి గదులు నిండిపోయాయి. పార్కింగ్ మొత్తం వాహనాలతో నిండిపోయింది.

**భక్తుల ఇబ్బందులు :**

భక్తులు అధిక సంఖ్యలో రావడం చేత దుకాణ దారులు కొబ్బరి కాయలను 100రూపాయలు చొప్పున అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి క్యూ లో నిలుచుంటే కనీసం ఒక నిమిషం కూడ స్వా మి అమ్మవార్ల ను చూడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్యాణ కట్టలో భక్తుల వద్ద నుంచి డబ్బులు వసులు చేస్తున్నారని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంత రము జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన జరుగుతుంది. అనంతరము జిల్లా కలెక్టర్ సందేశం ఇస్తారు. స్వాతంత్ర సమరయోధులు, అతిథులతో పరిచయ కార్యక్రమం కొనసాగుతుంది. విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్ ను వచ్చిన అతిథులు సందర్శించనున్నారు. ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కార్యక్రమం ముగిస్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ ప్రాక్టీస్ చేశారు. ఎస్పీ నరసింహ ప్రాక్టీసును పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే పౌరులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. పరేడ్ కమాండర్ గా రిసర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. సుదీర్ఘ పోరాటాలు చేసిన అనంతరం స్వాతంత్రాన్ని భారతీయులు సంపాదించుకు న్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి 1947 ఆగస్టు 15న స్వాతంత్రాన్ని సంపాదించుకొని ఆ తర్వాత రాజ్యాంగం అవసరమని భావించి 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఆ తర్వాత రాజ్యాంగబద్ధంగా దేశవ్యాప్తంగా పరిపాలన కొనసాగుతుంది. 1946లో భారత రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిషత్ లో సభ్యులుగా చేరి పలు దఫాలు సమావేశాలు నిర్వహించి రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఎన్నుకున్నారు. రాజ్యాంగం అమల్లోకి రావడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారు. లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని పేర్కొంటారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి లిఖిత రాజ్యాంగం అవసరమని పార్లమెంట్ తరహా ప్రభుత్వం అవసరమని భావించి రాజ్యాంగం ప్రకారంగా శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయశాఖ విధులను నిర్వహించేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రజాస్వామ్య, పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానంలో శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయశాఖకు అత్యంత ప్రాధాన్యత ఉంది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమల్లోకి వచ్చింది. జిల్లాలోని 486 గ్రామాలలో 23 మండల కేంద్రాలలో నల్లగొండ జిల్లాలోని 869 గ్రామాలలో 33 మండల కేంద్రాల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 427 గ్రామాలలో 17 మండల కేంద్రాల్లో అదేవిధంగా 19 మున్సిపాలిటీల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# వైన్ షాపుల సిండికేట్ దందా

(మొదటి పేజీ తరువాయి..)

ఆషాప్ నుండి సరఫరా జరిగే బెల్ట్ షాపులో మాత్రం అందుబాటులో ఉంటుంది. వైన్ షాపు యాజమాన్యులు కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీకి భిన్నంగా ఒక్కో సీసాపై రూ.20 నుంచి రూ.80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ మొత్తం నేరుగా సిండికేట్ ఖజానాకు చేరుతోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.స్టిక్కర్ పేరుతో సీజ్ డ్రామా..అడ్డగూడూరు వైన్స్ కాకుండా ఇతర మండలాల వైన్స్ లలో మద్యం కొనుగోలు చేసిన బెల్ట్ షాపులపై వైన్ షాప్ యజమానుల ప్రైవేట్ బృందాలు రంగప్రవేశం చేస్తున్నాయని సమాచారం. తమ వైన్స్ స్టిక్కర్ లేదన్న కారణంతో ఎక్సైజ్ అధికారుల మాదిరిగా రైడింగ్ చేసి మద్యాన్ని సీజ్ చేశామంటూ తీసుకెళ్లిపోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తనిఖీల పేరుతో ఏర్పాటు చేసిన ఈ ప్రైవేట్ సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా బెల్ట్ షాపుల ఇళ్లలోకి ప్రవేశించడంతో మహిళలు, కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర వైన్స్ నుంచి మద్యం కొనుగోలు చేస్తే కేసులు పెట్టిస్తామని, ఇతర మండలంలో మద్యం కొనుగోలు చేసిన బెల్ట్ షాప్ వ్యాపారస్తులను మద్యం సీసాలతో ఆటోలో ఎక్కించుకుంటే వాహనాలను సీజ్ చేయిస్తామని బెదిరింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**నిబంధనలకు తిలోదకాలు....**

18 ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయించరాదన్న నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ధరల పట్టిక బోర్డులు, మద్యపానం ఆరోగ్యానికి హానికరం" అన్న హెచ్చరిక బోర్డులు లేకుండా "మా ఇష్టమే శాసనం" అన్నట్లుగా వైన్స్ షాపులు వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**మొద్దునిద్రలో ఎక్సైజ్ అధికారులు?....**

ఈ అక్రమాలన్నింటినీ చూసీ చూడనట్లుగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నోట వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు జోగుతున్నారన్న విమర్శలు బాహాటంగానే వస్తుండటంతో, ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి..

## కొత్త ఓటర్ల నమోదు, అవగాహన కొరకు ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నాం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, జనవరి 25, ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం6 ద్వారా ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల దినోత్సవాన్ని ఓటర్లలో అవగాహన కల్పించడానికీ, ఎన్నికల ప్రక్రియలో సమాచారంతో కూడిన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి జరుపుకుంటామని, భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మంచి పరిపాలన దక్షత గల నాయకుడిని ఎన్నుకొని ఓటుకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని, కొత్తగా ఓటు హక్కు వినియోగించుకునే యువత లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియల్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని అలాగే చట్టసభలైన పార్లమెంటు, రాజ్యసభ, అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ వంటిపై కూడా అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పంచాయతీలు జడ్పిటిసి, ఎంపిటిసి మున్సిపాలిటీ సభ్యుల విధులు అవగాహన చేసుకోవాలని, కొత్త తరం ఆలోచన చేయాలని దేశం యొక్క భవితవ్యం మీ చేతిలో ఉన్నదని, ఏదో పండుగ లాగా ఓటు హక్కు వినియోగించుకో కూడదని అసలు ఓటు ఎందుకు వేస్తున్నామో ఆలోచించాలని, ఓటు హక్కు ఉన్న ప్రతివారు రాబోయే తరాలకు ఓటు విలువ తెలియజేయాలని శిఖి ప్రతిజ్ఞ చేయించారు.భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేసున్నాము.అదనపు కలెక్టర్ కె సీతా రామారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ముఖ్యమైనదని, బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని అలాంటి ఓటును స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదని అన్నారు.అంతకుముందు సూర్యాపేట ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బంది స్కూల్, కాలేజీ విద్యార్థులు, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ క్యాడట్లు మండది ఏవిన్యూ నుండి ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలిగా బయలుదేరి కలెక్టరేట్ చేరుకున్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు కోసం కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు, షీల్డ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, డీఈఓ అశోక్, సామాజిక పర్యావరణవేత్త దుచర్ల సత్యనారాయణ, తాసిల్దార్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల, కాలేజీ విద్యార్థులు,ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ క్యాడట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధం

(మొదటి పేజీ తరువాయి..)




పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి ఓటరు చైతన్యం కావాలన్నారు. దేశంలో యంగ్ ఇండియన్స్ ను చైతన్యం చేసేందుకు వివిధరకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటర్లు ఓటు వేశారని,అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ లో 60 శాతం ఓటర్లు మాత్రమే ఓట్లు వేశారన్నారు. మహిళా ఓటర్ల శాతం ఎక్కువగా ఉందని, గ్రామీణ ఓటర్లు ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని,పట్టణ ఓటర్లు మాత్రం ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఓటు మనకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిఫలించే మార్గం ఓటే అని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు భాగస్వామి అని కలెక్టర్ స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువత తప్పనిసరిగా ఓటరు గా నమోదై ఎన్నికలలో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రామ స్థాయిలో ని ప్రతి ఓటరు ను నమోదు చేసి ఎస్ఐఆర్ 74 శాతంపూర్తి చేసినందుకు జాతీయస్థాయిలో అవార్డు రావడం పట్ల ఈఆర్వోలను, బిఎల్ఓ లను అభినందించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కును పొందిన 5 గురికి ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ఓటర్లను చైతన్య పరచడానికి ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సండే సైకిల్" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహనతో పాటు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఈఆర్వోలు , బిఎల్ఓలు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గుండు రామాంజిగౌడ్

**గరిడేపల్లి, జనవరి 25, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కు చెందిన సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులుగా రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండలం లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజిగౌడ్, ఉపాధ్యక్షులుగా కటకం వేణు, ప్రధాన కార్యదర్శిగా బానోతు అరుణ రమేష్, కోశాధికారిగా కుర్రి మహేష్, కార్యదర్శిగా కాచవరపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారామరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల్దూరు సందీప్, కటకం రమేష్, ఆరే కృష్ణారెడ్డి, పరమేష్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

**గరిడేపల్లి, జనవరి 25, ప్రభాతవార్త :**



పేద ప్రజల కోసం నిరంతరం పోరాడి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అమరులైన నాయకుల ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గానుగ మండల గ్రామంలో స్వాతంత్ర సమర యోధులు కడియాల జానకమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపన ధ్యేయంగా, నిరుపేద కుటుంబాల జీవనం బాగుపడాలని సిపిఐ తరఫున పోరాటం చేసి అసువులు బాసిన వారిలో జానకమ్మ ఒకరని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన అమరుల ఆశయ సాధనకు అందరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మొదట జానకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ గడియాల పద్మ, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త సతీష్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ గోవిందు, శేఖర్, షేక్ నబి సాహెబ్, పుల్లయ్య, సైదులు, తిరపయ్య, కాశయ్య, గోవిందరెడ్డి, పీర్ సాబ్, ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రావతి భావన ఋషి కల్యాణమహోత్సవం

**మేళ్లచెరువు జనవరి 25 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ భద్రావతి భావన ఋషి ఆలయంలో ఆదివారం స్వామి వారి అమ్మ వారి కల్యాణమహోత్సవ కార్యక్రమాలను వేదపండితులు అత్యంత ఘనంగా వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి పోశం వీరారెడ్డి పద్మశాలి సంఘ పెద్దలు మురళి విరాంమోహన్ రంగారావు విరమళ్ళ చిన అంకయ్య రామ మోహనరావు శ్రీనివాసరావు నాగరాజు అంజి పవన్ శ్రీను రాజేష్ నారాయణ తో పాటు భారీ సంఖ్యలో పద్మశాలి సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:**



మండలం పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు . గ్రామానికి చెందిన దొంగరి శ్రీదేవి జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్, టిపిసిసి అధికార ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు రూ 6,50,000 ల విలువైన స్థలం విరాళంగా ఇచ్చారు. ఇటీవల ఎన్నికైన సర్పంచ్ మచ్చా వెంక టేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన భవన నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. దాతలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా భవనాలు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందు తాయని, ప్రజలకు సేవలు చేయటానికి పంచాయతీ అధికారులు అందు బాటులో ఉంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, మంత్రి ఉత్తమ్ కృషితో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింత కుంట్ల సైదయ్య దంపతులు, మాజీ సర్పంచ్ దొంగరి అరుణ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బత్తిని మాధవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు చక్కర వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి ప్రభాకర్, మాజీ ఎంపీపీ గొట్టుముక్కుల నిర్మల, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కస్తాల రామయ్య, గ్రామ పెద్దలు అంకతి అప్పయ్య, కీత అప్పారావు, కీలిశెట్టి బక్కయ్య, వార్డు మెంబర్‌లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ జోలికొస్తే సహించేది లేదు

### మాజీ ఎమ్మెల్యే మల్లయ్య దిష్టిబొమ్మ దగ్ధం



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 25, ప్రభాత వార్త :** మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని తరిమి కొడతామని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ అన్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రధాన రహదారిపై ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కోదాడ హుజూర్ నగర్ ల ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై విమర్శ లు చేసే స్థాయి మల్లయ్య యాద వ్‌కు లేదని విమర్శించారు. మల్లయ్య యాదవ్, కేవలం వార్త ల్లో కనపడేందుకు దిగజారుడు విమర్శలు చేస్తున్నారని అన్నా రు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వం పై నోరు పారేసుకుంటే జిల్లాలో తిరగనివ్వబోమని తీవ్రంగా హెచ్చరించారు. మల్లయ్య యాదవ్ వెంటనే క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్య క్షులు తేజావత్ సైదులు నాయ క్, యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయ కులు నకిరేకంటి సతీష్, లచ్చ మల్ల హరీష్, చలక్ష్మణ్, చెన్నగా ని వెంకన్న, జగన్, గుండు అశో క్, బంటు సైదులు కందుల వినో ద్ ,దాసు గోపి, రంగ, నాగరాజు, యల్లావుల మహేష్, కందుల సాయికుమా ర్, గుండు గోపి, తదిత రులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజా కార్యక్రమాలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 25** నార్కట్పల్లి బస్టాండ్ వెనుకగల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు నిడికొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం రథసప్తమి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా నవగ్రహ హోమము, ఆదిత్య హోమం,అభిషేకములు, ప్రత్యేక పూజా అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని కొలుచుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## కడుపు నొప్పితో బాధపడుతూ మహిళ ఆత్మహత్య

**జాజిరెడ్డిగూడెం, జనవరి (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కొరివి బిక్షం సతీమణి కొరివి రాములమ్మ (45) గత కొంతకాలంగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 15వ తేదీ రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ గడ్డి మందు తాగి అపస్మారక స్థితికి చేరింది. కొంతసేపటికి గమనించిన ఆమె కుమారులు వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ 8 రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నార్కట్పల్లి లోని కామినేని హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 24వ తేదీ సాయంత్రం సుమారు 4.33 గంటలకు ఆమె మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు కొరివి సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు తెలిపారు. మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పరీక్ష అనంతరం రక్త సంబంధీకులకు అప్పగించినట్లు తెలిపారు.

## గుర్రంపోడులో ఘోర రోడ్డు ప్రమాదం

### చెట్టుకు కారు ఢీకొని డ్రైవర్ మృతి



**గుర్రంపోడు, జనవరి 25, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని శాంతినగర్ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దేవరకొండ నుండి నల్లగొండ మార్గంలో ప్రయాణిస్తున్న గిళీ 09 నిని 9972 నంబర్ గల కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారు అత్యంత వేగంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ గా పనిచేస్తున్న నేరడు గొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కంబాల శ్రీను (26) అనే యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు తన వ్యక్తిగత పనుల నిమిత్తం దేవరకొండ నుండి నల్గొండ వైపు వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీయడానికి స్థానికులు మరియు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కారు అతివేగంగా ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రహదారిపై మలుపు వద్ద వాహనం అదుపు తప్పి నేరుగా చెట్టును ఢీకొట్టింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

## బ్రిక్స్ ఇండస్ట్రీలో కూలీ మృతి

**మాడుగులపల్లి, జనవరి 25 ప్రభాత వార్త**

సిమెంట్ బ్రిక్స్ ఇండస్ట్రిలో, కూలీ గా పనిచేస్తున్న కూలీ ధనిరాం (37) మృతీ చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మండల కేంద్రం లోని మాడుగుల రామకృష్ణ కు చెందిన సిమెంట్ బ్రిక్స్ ఇండస్ట్రీ లో కూలీగా పనిచేస్తున్న,ఛత్తిస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మృతుడు ఆకస్మాతుగా కుప్పకూలగా, గమనించిన తోటి కూలీ, బ్రిక్స్ యజమాని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు. మృతుడి తండ్రి కందేరామ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఉత్తమ్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ క్షమాపణ చెప్పాలి

**అనంతగిరి జనవరి 25 ప్రభాత వార్త:**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో మల్లయ్య యాదవ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలపైన చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే విరమించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బొల్లం మల్లయ్య యాదవ్ హయంలో జరిగిన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి పసలేని ఆరోపణ చేస్తున్నారన్నారు.వ్యక్తిగతంగా టార్గెట్



చేయడం,వ్యక్తిగతమైన దూషణ చేయటం సబబు కాదని తెలియజేశారు.రాజకీయాల్లో విలువలు పాటించాలని,కోదాడ అభివృద్ధి ప్రదాతలుగా చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తమ దంపతులపై ఈ రకమైన విమర్శలను సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని ప్రజాక్షేత్రంలో మల్లయ్య యాదవ్ తీరుని ఎండగడతామని పేర్కొన్నారు.మంత్రి,ఎమ్మెల్యే లకు పిల్లలు లేరని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు ఎన్నోసార్లు చేశారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులకు బహిరంగ క్షమాపణలు చెప్పి తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్ దంపతులను విమర్శించే స్థాయి మల్లయ్య యాదవ్ కు లేదని రాజకీయ ఉండిపో కోసం వ్యక్తిగత విమర్శలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి,గునుకల గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,బానోతు బాబు నాయక్,వెంపటి వెంకటేశ్వరరావు,డేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,వివిధ గ్రామాల సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త :**

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పైన చేసిన అనుచిత వ్యక్తిగత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,మండల పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకట్ రెడ్డిలు బొల్లం మల్లయ్య యాదవ్ ను డిమాండ్ చేశారు. కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దగ్ధం చేసి అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు .ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయకుండా ఎక్కడపడితే అక్కడ మట్టి దందా లిక్కర్ దందాలు చేసుకుంటూ కోదాడ ప్రజలు భయ భ్రాంతులకు గురి చేశారన్నారు.ప్రతిపక్ష



నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించిన ఘనత బొల్లం మల్ల యాదవ్ కి దక్కిందన్నారు. సొంత గ్రామం కరివి రాల మహిళా సర్పంచి పైన అక్రమ కేసులు పెట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్, షాది ముబారక్, చెక్కుల అవినీతి మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. రెండు నియోజకవర్గాలను కాపాడుకుంటూ ఎక్కడ రూపాయి అవినీతి లేకుండా నీతిగా నిజాయితీగా పాలన కొనసాగిస్తు అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి పైన వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాన శివకృష్ణ, రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, గోపాల పురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, బృందావన పురం సర్పంచ్ సరిత చైతన్య, మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలినీ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, కరిరాల మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, దేవబత్తిని రమేష్, మొక్క బిక్షపతి ,శెట్టి సతీష్ , విజయవర్ధన్, వినయవర్ధన్, కాసాని వెంకన్న, శ్రీకాంత్, రియాజ్, లింగయ్య, మొలుగురి ఉపేందర్, నలమాధ వీరబాబు, రవి ,వీరబాబు, పల్లపు శ్రీను, డి వెంకటేశ్వర్లు, మోలానా,విజయ్ ,దినేష్, ఎలక రామిరెడ్డి, కాసాని పుల్లయ్య, వేణు, వీరబాబు, నాగరాజు ,మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త:**

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలు గూరి గోపయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని రత్నవరంలో లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్లగా చేస్తున్న రసాయనిక సాగుతో నేల పూర్తిగా దెబ్బతిన్నదని, దీంతో భూసారం తగ్గిందన్నారు. భూసారం పెరగాలంటే తొలకరిలో పచ్చి రొట్ట పంటలు సాగు చేయాలని, పంట సమయంలో జీవామృతం, ఘన జీవామృతం నేలకి వాడాలన్నారు. అలాగే పంటల్లో ఆశించే చీడ,



పీడల నివారణకు వేప గింజల కాషాయం, నీమాస్త్రం, తూటికాడ, వాయిలాకు, దశపత్రి, ఆవు మూత్రం ఆవు పేడ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణాలు పిచికారీ చేసి నివారంచవచ్చన్నారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయం చేయాలన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కుడా తమ కుటుంబ అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాల్సి ఉందేనన్నారు. మన ఊరు రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేపట్టి అందరికి ఆదర్శంగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిని విజయ్ వర్ధన్ రెడ్డి, ఆదర్శ రైతులు రామిని రామ్ రెడ్డి, కన్నెబోయిన రామారావు, పల్లి సంజీవరెడ్డి, రైతులు పగడాల శ్రీనివాస రెడ్డి, సోమ శ్రీను, రామిని భూపాలరెడ్డి, తోకల ప్రభాకర్ రెడ్డి, రామిని దేవి రెడ్డి, రాజుల కృష్ణ మూర్తి, పోలంపల్లి. వీరబాబు, లక్ష్మి నర్సింహారెడ్డి, పగడాల రామ కృష్ణా రెడ్డి, రానిని సాగర్ రెడ్డి, మొలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మత్తులో ప్రయాణం మృత్యువుకు మార్గం....

**కోదాడ, జనవరి 25, ప్రభాతవార్త :**

మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలో రద్దీగా ఉండే పలు కూడళ్లలో ఆయన ప్రజలకు మైకు తో అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ముఖ్యంగా యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా



ఉంచాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.




# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు



**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త :**

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలు సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం నిరసన తెలుపుతూ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. మల్లయ్య యాదవ్ వ్యక్తిగత దూషణలకు పాల్పడటం బాధాకరమన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి గర్వపడాలి తప్ప విమర్శలకు పాల్పడటం సరైనది కాదన్నారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు, ఉపసర్పంచ్ కొత్తపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, కస్తూరి లక్ష్మయ్య, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోపణలు సమంజసం కాదు

**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త :**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా బాధ కలిగించాయని నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోదాడలో మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన సభలో మంత్రి ఉత్తమ్ దంపతులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీనేతగా ప్రభుత్వంపై, ప్రజల సమస్యలపై స్పందిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. మంత్రి దంపతులకు పిల్లలు లేరని చస్తే తల కొరివి పెట్టే దిక్కు లేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో కూడా ఇటువంటి ఎన్నోసార్లు చేశారని తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం బహిరంగ క్షమాపణలు చెప్పి తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి దేశ రక్షణ కోసం యుద్ధ విమానాలు నడిపి ప్రమాదంలో గాయపడి రాష్ట్రపతి భవన్ లో విధులు నిర్వహించి ప్రజాసేవ చేయాలనీ తపనతో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా ప్రజలకు ఎన్నో వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తుల పట్ల వ్యక్తిగతమైన ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు కూడా ఇదేమిటని ముక్కున వేలుసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విధమైన ఆరోపణలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## సుద్ధ ముక్కల పై జాతీయ నాయకులు ప్రతిమలు

**అనంతగిరి జనవరి 25 ప్రభాత వార్త:**

సుద్ధ ముక్కపై జాతీయ నాయకుల ప్రతిమలను చెక్కి ఓ సూక్ష్మ కళాకారుడు పలువురుతో శభాష్ అనిపించుకున్నాడు.మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గల నరేష్ చారి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుద్ధముక్కలపై పలువురు జాతీయ నాయకుల,స్వాతంత్ర్య సమరయోధుల ప్రతిమలను చెక్కి తన దేశభక్తిని చాటుకున్నాడు.నరేష్ చారి గతంలో సూక్ష్మ వస్తువులు బియ్యం,పప్పు,చింత గింజలు,సబ్బు బిళ్ళ లపై,పెన్సిల్ మొనపై పలు కళా ఖండాలు చెక్కి సూక్ష్మ కళ తో పలువురి మన్నలను పొందాడమే కాకుండా అనేక అవార్డులను పొందాడు.ప్రభుత్వం ప్రోత్సహిస్తే సూక్ష్మ కళలో మరింత రాణించి పేరు సాధిస్తానన్నాడు.

## ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి

త్రిపురారం, జనవరి 25. ప్రభాత వార్త:

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు ఓటు హక్కు ఊపిరి లాంటిదని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు ఓటర్ దిన ఆవశ్యకతను వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య పునాదుల పరిరక్షణలో భాగంగా ఏర్పాటుచేసిన ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవడం, కుల,మత,వర్గ,భాష రహితంగా ఓటు హక్కును వినియోగించుకొని నిజాయితీ గల తమ ప్రజా సేవకులను నిస్వార్థంగా ఎన్నుకునే వ్యవస్థను ఏర్పాటు చేసిన ఈ ఓటు వల్ల ఎన్నికల



వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. అంతకుముందు తహశీ ల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామావత్ రవి నాయక్, స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ,ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, ఏ ఎస్ ఓ దీపా రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు, జనవరి 25 ప్రభాతవార్త:

గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన మేక శ్రీధర్ రెడ్డి కుమారుడు హన్సిత్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు దర్వేశి పురంలోని గౌడ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేక రఘుపతి రెడ్డి, మునుకుంట్ల రాజేష్ రెడ్డి,అందుగుల శీనయ్య , కూ నూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, పాశం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:

హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా ఇంచార్జి పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆదేశానుసరం ఆదివారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నియోజకవర్గ అధ్యక్షులు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ మండల కమిటీలు వేయాలని, గ్రామ స్థాయిలో భూతు కమిటీలు వేయాలని పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నుండి సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్,



నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి, అయితగోని మధు గౌడ్, అలుగుబెల్లి సందీప్ రెడ్డి, వసంత్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు బొంగరాల జానయ్య, కొత్త నాగరాజు, వేణు గౌడ్, రేపాకుల సాయి, బొమ్ము సాయి, సోషల్ మీడియా ఇంచార్జి మద్దాల భాను, పోలె మధు,కట్ట రాకేష్ రెడ్డి, వల్కి ప్రభాకర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి రంజిత్, అజ్జు, మహేష్ యాదవ్, వేణు, కొండా మధు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును సద్వినియోగం చేసుకోవాలి

తహసిల్దార్ రఘు

హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:



ప్రజలంతా తమ ఓటు హక్కును చైతన్యంతో సద్వినియోగం చేసుకోవాలని అనుమల మండల తహసిల్దార్ రఘు అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హాలియాలో బ్యానర్లు, టీషర్ట్స్ ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అలాంటి ఓటు పట్ల యువకులు, చైతన్యవంతులై తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రధాన సెంటర్లో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్మాస్టర్లు గుండా కృష్ణమూర్తి, ఆర్ ఐ నవీన్, ఏఎస్ఓ రవి, వెంకట్రామిరెడ్డి, పూర్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి స్థలం ఇవ్వడం అభినందనీయం



హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:

నూతన గ్రామపంచాయతీ భవనానికి కావాల్సిన స్థలాన్ని దాతలు అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఇవ్వడం అభినందనీయమని అనుముల మండలం కపాస్ పల్లి సర్పంచ్ పెరుమాళ్ళ వేణుగోపాల్ అన్నారు. ఆదివారం గ్రామస్తుల సమక్షంలో విరాళంగా ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సొంత భూమిని ఇచ్చి నూతన గ్రామపంచాయతీ అభివృద్ధికి దోహదపడడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా శ్రీ వాసవి సేవాసమితి సేవలు

సూర్యాపేట టౌన్, జనవరి 25, ప్రభాతవార్త



:సమాజ సేవ లక్ష ్యంగా శ్రీ వాసవి సేవా సమితి సేవలు అందిస్తుందని శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్స్ బిల్డింగ్ లో శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనే మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల క్రితం శ్రీ వాసవి సేవా సమితి స్థాపించి ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల ఉన్న ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం కు సహకారం అందిస్తుందని తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరాల పాటు కార్పొరేట్ హాస్పిటల్లో రాయితీ కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐదుగురు పేద ఆర్యవైశ్యులకు మందులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ గా ఈగ దయాకర్ గుప్త, గౌరవ సలహాదారులుగా గోపారపు రాజు అధ్యక్షులుగా బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా దేవర్శెట్టి నాగరాజు, కోశాధికారిగా సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి లు,సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గరినే సాయి కుమార్ ,గరినే సంతోష్ కుమార్,గరినే ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి కృపాకర్. రాష్ట్ర కార్యదర్శి బానూరు నాగేంద్రం,ప్రవీణ్,కళ్యాణ్, చల్లా ప్రకాష్,మారం గోవింద్, రాఘవేంద్ర,బిక్కుమల్ల ఉపేందర్,నూక వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల స్నేహ సంబంధాలు మెరుగవుతాయి

ఎస్సై సాయి ప్రశాంత్

హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:

క్రీడల వల్ల గ్రామాలు, వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. ఆదివారం అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళ్యాణమాసం సందర్భంగా క్రీడా పోటీ లను నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమలో గ్రామ సర్పంచ్ వడ్డగోని సరస్వతీ, లక్ష్మయ్య, పంచాయతీ సెక్రెటరీ పెరుమళ్ళ వెంకన్న, రుద్రాక్షి తిరుపతయ్య, యూత్ అధ్యక్షులు అనుముల సురేష్, శ్రీకాంత్, స్వామి, మహేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు తెలుసుకున్న బీర్ల

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో గౌడ అన్నలు కల్లు గీసే చెట్ల వద్ద కు వెళ్లిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కల్లు తాగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు రోడ్డును మరమ్మతులు చేసిన సందర్భంగా గౌడ్ అన్నల స్వాగతం మేరకు తాటి వనంలో సురా పానకం (కల్లు) ను స్వీకరించి వారి సాధక బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభకు మర్రిగూడ నుంచి మహిళలు

**మర్రిగూడ: జనవరి 25ప్రభాతవా**

ఆదివారం రోజున అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభకు మర్రిగూడ మండల కేంద్రం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, జాతీయ మహిళా సంఘమైన ఐద్వా మహిళల సమాన హక్కుల కోసం అనేక చారిత్రక పోరాటాలు చేసిందని తెలిపారు. విద్య హక్కు, బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపీసీ 498ఎ సెక్షన్, కేంద్ర-రాష్ట్ర మహిళా కమిషన్లు, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ వంటి అంశాలపై ఐద్వా కీలక పాత్ర పోషించిందన్నారు. రాష్ట్రంలో



చీఫ్ లిక్కర్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఐద్వా చేపట్టిన పోరాటాలతో ఆ విధానాన్ని నిలువరించడంతో పాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పనివారిని సంఘటితం చేసి స్నేహ ఇంటి పనివారల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి కనీస వేతన చట్టాన్ని సాధించిందని పేర్కొన్నారు. అలాగే పని హక్కు, ఆహార భద్రత, మద్యం నియంత్రణ, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టత వంటి అంశాలపై వేలాది మహిళలను కూడగట్టి హక్కులు సాధించిందన్నారు. అదే సమయంలో మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ-పురుష నిష్పత్తి, విద్యా-వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, నిత్యావసర ధరల పెరుగుదల మహిళలను తీవ్ర సమస్యల్లోకి నెట్టేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత పదేళ్ల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని విమర్శించారు. మహిళల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం ఐద్వా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మునుగోడు నియోజకవర్గస్థాయి నాయకురాలు దామెర లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నీలకంఠం రాములు, అందుగుల యాదమ్మ, దామెర బిందు, సిరిసాల పోచమ్మ, ఏర్పుల యాదమ్మ, ఇస్కిల్ల రాములమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లు ...



**చండూరు, జనవరి25, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ .బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ద్వారా పార్లమెంట్ సభ్యులను, శాసన సభ్యులను చట్టసభలకు పంపించేందుకు ఓటు హక్కు కల్పించారని చెప్పారు. జాతి, మతం, కులం అన్న బేధం లేకుండా దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు పౌరులకు ఇచ్చిన హక్కు ఓటు హక్కు అని వివరించారు. గతంలో బీఎల్వోల ద్వారా, తహసీల్దార్ల ద్వారా ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకునేవారని, ప్రస్తుతం ఎన్నికల కమిషన్ 2026 జనవరి 1వ తేదీ నుంచి మన మొబైల్ నుంచి ఆన్లైన్ లో యాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. మారం వెంకటరమణారెడ్డి, డా. మురళీనాయక్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీహరి, మర్రి గణేష్ రాజు, శివశంకర్, చిన్న మహేష్, చక్రవర్తి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్స్ అందజేత

**కొండమల్లేపల్లి, జనవరి25, ప్రభాతవార్త:**



జాతీయ నెహ్రూ యువకేంద్రం మై భారత్ నల్గొండ, జన చైతన్య యువజన సంఘం గుమ్మడవల్లి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న గ్రామీణ విద్యార్థులకు క్రీడల్లో ఆసక్తి పెంపొందేందుకు కబడ్డీ, రన్నింగ్, షటిల్, కోకో ఆటలు ఆడించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం పెంపొందుతాయని అన్నారు గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువత, విద్యార్థులను సరైన మార్గంలో నడిచేందుకు సహకరిస్తున్న జన చైతన్య, యువజన సంఘం సేవలు, ఆలోచనలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందిస్తూ షీల్డ్, మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు షేక్. ఫయాజ్, కొండమీది శంకర్, కొత్తగొల్ల నరసింహ, నేతాళ్ళ నాగరాజు, పాఠశాల ఆధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది



**కొండమల్లేపల్లి, జనవరి25, ప్రభాతవార్త:**

యువత క్రీడలలో రాణించాలని క్రీడాకారులకు అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండలం గౌరికుంటతండాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అని ఆయన అన్నారు. క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుందని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. యువత క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్, బిఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, గుండెబోయిన లింగం యాదవ్, పంది హరికృష్ణ, శివ, శ్రీరాములు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి సర్పంచ్ బుజ్జి చందులాల్



**నాంపల్లి, జనవరి25, ప్రభాతవార్త:**

గ్రామాభివద్ధికి అందరూ సహకరించాలని రాజ్యతండా సర్పంచ్ రమావత్ బుజ్జి చందూలాల్ కోరారు. నాంపల్లి మండల పరిధిలోని రాజ్యతండా సర్పంచ్ రమావత్ బుజ్జి చందూలాల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వార్డు సభ్యులు, అధికారులు, ప్రజల సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో మంచినీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, తదితర సమస్యలను పరిష్కరించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కార్యదర్శి శ్రీను, ఉపసర్పంచ్ రమావత్ రమేష్, వార్డు సభ్యులు అమాలి, శిరీష, రమేష్, లలిత, ఈశ్వర్, రవికుమార్, హనీ, సాలి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, విబీకే, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కుపై విద్యార్థుల ప్రతిజ్ఞ



**మ్మర్రిగూడ జనవరి 25 ప్రభాతవా**

మ్మర్రిగూడ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత కీలకమో తహశీల్దార్ వివరించారు. అనంతరం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీటీ నిర్మల దేవి, ఆస్ఐ పాండురంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖుదభక్షాపల్లిలో ఫర్టిలైజర్ షాపు ప్రారంభం



**మ్మర్రిగూడ జనవరి 25 ప్రభాతవా**

ఎదభక్షాపల్లి గ్రామంలో శివన్నగూడ గ్రామవాసి మారగోని స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంగయ్య ఫర్టిలైజర్ షాపును శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివన్నగూడ గ్రామ సర్పంచ్ శ్రీ రాపోలు యాదగిరి షాపును ప్రారంభించి, షాపు యజమాని మారగోని స్వామిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి నాణ్యమైన సేవలు అందిస్తూ రైతులకు ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ పూల సతీష్ బొమ్మగోని మహేష్, పూరిపక్క మహేందర్, నందికంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు -

**మర్రిగూడ జనవరి 25 ప్రబతావా**



మండల కొట్టాల గ్రామపంచాయతీ లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలతో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, తీలివీ రజిత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి గంట భాగ్య, రెండో బహుమతి కొలుగూరి సంధ్య, గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# కల్యాణోత్సవానికి ముస్తాబైన కట్టంగూర్ లక్ష్మీనారాయణుడు

### ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు పూర్తయిన ఏర్పాట్లు
### మంత్ర ముగ్దుల్ని చేసే పాలరాతి మూలవిరాట్‌లు

**కట్టంగూర్,జనవరి 25, ప్రభాతవార్త,** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తా బయింది. తొలుత మహా లక్ష్మమ్మ ఆలయం గా ఆ తర్వాత లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంగా ఈ దేవాలయం రూపాంతరం చెందింది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడా లేనివిధంగా తెల్లటి పాల రాతితో అందంగా చెక్కిన లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవారిల మూల విరాట్ విగ్రహాలు ఈ ఆలయ గర్భాలయంలో ముగ్ధ మనోహరంగా భక్తులను ఆకర్షిస్తాయి. ఈపురాతన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పతరువుగా పేరుగాంచింది. ఇక్కడ ఆలయాన్ని సందర్శించి తమ కోర్కెలను వేడుకుంటే లక్ష్మీనారాయణుడు కల్పతరువుగా వాటిని ఈడేర్చుతాడని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తూ స్వామి వారిని కొలుస్తుంటారు. ప్రతి ఏడాది మాఘశుద్ధ భీష్మ ఏకాదశి పర్వదినాన స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాన్ని జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది జనవరి 29వ తేదీన స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరగనుంది. ఈనెల 25 నుండి 29 వరకు ఐదు రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఆలయ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందుకోసం ఆలయానికి ఆకర్షణగా నిలిచే





రంగులతో అలంకరించారు. అంతే కాకుండా విద్యుత్తు బల్బులతో ఆలయ ప్రాంగణాన్ని అంతా ముస్తాబు చేశారు. ఆలయం వద్ద రహదారిపై ఏర్పాటుచేసిన విద్యుత్తు దీపాలతో కూడిన వెంకటేశ్వర స్వామి, శివయ్య, శ్రీకృష్ణుల చిత్రాలు రాత్రిపూట ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామడుగు శ్రీనివాస్ శర్మ, ఆలయ చైర్మన్ ఒరుగంటి రమేష్ గుప్తాలు తెలిపారు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు 25వ తేదీ నుండి వార్షిక బ్రహ్మో త్సవ పూజా కార్యక్రమాలు జరగ నున్నాయి. రథసప్తమి పర్వదినమైన ఆదివారం బ్రహ్మోత్సవ ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. గణపతి పూజ, పుణ్యాహావాచనం, మంట పారాదన పూజలు నిర్వహించారు. 26వ తేదీన దుర్గా సహిత రుద్ర హోమం శ్రీ లక్ష్మీ నారాయణ హోమం నిర్వహించనున్నారు. 27న లక్ష్మీ గణపతి హోమం, మన్య సుక్త హోమం, ఆంజనేయ స్వామికి ఆకు, వడమాల పూజ,



28న లక్ష్మీ నారాయణ స్వామి హోమం, నవగ్రహ హోమం, పంచాయతన హోమం, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, మంగళ స్నానాలు, 29వ తేదీ భీష్మ ఏకాదశి పర్వదినాన తృతీయ వార్షిక ఏకాదశి హోమం అనంతరం మహా పూర్ణాహుతి, ఎదుర్కోలు ఉత్సవం, మధ్యాహ్నం ఒంటిగంట 16 నిమిషాలకు అభిజిత్ లగ్న పుష్కర సుముహూర్తాన మధ్యాహ్నం ఒంటిగంట 16 నిమిషాలకు లోకకళ్యాణం కోసం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. తొలి రోజు బ్రహ్మోత్సవ అంకురార్పణ పూజలను కౌలక్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగంటి రమేష్ ఉష, ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి సైదులు సైదమ్మ దంపతులతో పాటు గౌరవ సలహాదారులు కోమటి భాస్కర్, మీలా వేణు మాధవ్, భక్తులు గుండు రూప, దోరపల్లి పద్మ, కడవేరు కృష్ణవేణి, కోమటి సుశీలమ్మ, ఇల్లందుల మణెమ్మ, సంధ్యమ్మ, అయితగోని సునీత, దేశ భిక్షమమ్మ, మూడుదుడ్ల అండాలు, కొల్లూరి శివ, బత్తిని సత్తయ్య, సుంకరబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

---

# ఓటుహక్కు శక్తివంతమైన ఆయుధం

### మండల తహశీల్దార్ ఏ.పుష్పలత

కట్టంగూర్, జనవరి 25, ప్రభాతవార్త, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత ఓటర్లపైనే ఉందని కట్టంగూర్ మండల తహశీల్దార్ ఏ.పుష్పలత పేర్కొన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రధాన వీధి గుండా సాగిన ఈ ర్యాలీ ఓటు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించింది. ఈ ర్యాలీని మండల తహశీల్దార్ పుష్పలత ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య రక్షణకు ప్రతి ఓటు ఎంతో విలువైనదన్నారు. ప్రజలు తమ ఓటును నిష్పక్షపాతంగా, ఎటువంటి ప్రలో



భాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ పుష్పలత సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆల్బర్ట్ ఫ్రాంక్లిన్, గిర్దవారి జి వి ఎస్ రామారావు, పంచాయతీ కార్యదర్శులు మన్నెం వెంకటేష్, వీపురి రవీందర్, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మేడి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

---

# అనసూయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మండలి చైర్మన్

**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తేరటుపల్లి హనుమంతు మాతృమూర్తి తెరటుపల్లి అనసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అనసూయమ్మ మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తెలంగాణ విజయ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాస్, నర్రా మోహన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, పాటి మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్ , మాజీ జెడ్పిటిసి చేపురి రవీందర్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, నూనె వెంకటస్వామి తదితరులు ఉన్నారు.



---

# ఐద్వాసభలకు బయలుదేరిన మహిళలు

చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త



హైదరాబాదులో జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ మహాసభలకు చిట్యాల నుండి మహిళలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మహిళలు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈనెల 26 నుండి 20 వరకు వివిధ రాష్ట్రాల మహిళ ప్రజలతో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారం పార్వతమ్మ, మేడి సుగుణమ్మ, బూరుగు కృష్ణవేణి, కడగంచి అండాలు, బొడ్డు లక్ష్మి, లడ్డే విజయలక్ష్మి, మేడి శోభ, జనపాల జ్యోతి, బత్తుల మమత, జిట్టా రమాదేవి, ఇందిరా, ఐతరాజు యాదమ్మ, పి అండాలు తదితరులు ఉన్నారు.

---




# ఫాదర్ కనుమూరికి ఘన సత్కారం ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు..

కట్టంగూర్, జనవరి 25, ప్రభాతవార్త,



కట్టంగూరు మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నపురికి చెందిన పాదర్ కనుమూరి నిరంజన్ 25 ఏళ్లుగా వివిధ దేశాల్లో, ప్రాంతాల్లో క్రైస్తవ మత గురువుగా సేవలందిస్తున్న సందర్భంగా రజిత జూబ్లి వేడుకలు చిన్నపురిలోని చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన మతగురువులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నిరంజన్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నల్గొండ మేత్రాసన పీఠాధిపతులు కరణం థమన్ కుమార్, విచారణ గురువులు పాదర్ లీనో, గోరంట్ల జయరాజు, కిశోర్, జీవన్, స్థానికులు కొంక ఆంథోని, తదితరులు పాల్గొన్నారు.

# డిండి వాసి పున్న దినేష్‌కు తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డు

డిండి, జనవరి 25, ప్రభాతవార్త,



కంపెనీ స్థాపించిన కొద్ది రోజుల్లోనే రెండు తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వేగంగా విస్తరిస్తూ, ప్రస్తుతం 50 అవుట్ లెట్స్‌తో విజయ వంతంగా కొనసాగుతున్న తెలంగాణ చాయ్ సంస్థను, ఫ్రాంచైజ్ విభాగంలో తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డ్స్ - 2026 కు ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ ప్రకటించింది. ఈ గౌరవప్రదమైన అవార్డును నాగోల్‌లో నిన్న నిర్వహించిన అవార్డు కార్యక్రమం లో ప్రముఖ సినీ నటి భూమిక చావ్లా చేతుల మీదుగా ఆ సంస్థ ప్రతినిధి, డిండి వాసి పున్న దినేష్ స్వీకరించారు. సాంప్రదాయ తెలంగాణ చాయ్ రుచిని ఆధునిక వ్యాపార మోడల్‌తో మేళవిస్తూ, రెండు తెలుగు రాష్ట్రాలలో తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండ్‌గా తెలంగాణ చాయ్ ప్రత్యేక గుర్తింపు పొందింది. రాష్ట్ర యువతకు వ్యాపార అవకాశాలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు తమపై ప్రజలు చూపిస్తున్న నమ్మకానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో మరిన్ని అవుట్‌లెట్స్‌ను ప్రారంభిస్తూ నాణ్యత, సేవల్లో మరింత మెరుగైన ప్రమాణాలు పాటిస్తామని సంస్థ యాజమాన్యం వెల్లడించింది.

# నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కట్టంగూర్, జనవరి 25, ప్రభాతవార్త,** లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మండలంలోని కురుమర్తిలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్ లు తెలిపారు. ఈమేరకు వారు వివరాలను వెల్లడిస్తూ కురుమర్తిలో ఉదయం తొమ్మిది గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం, డయాబెటిస్ స్క్రీనింగ్ జరుగుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# నేడే స్వామి వారి కళ్యాణం







### లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 25** ప్రసిద్ధ శైవ క్షేత్రం తెలంగాణ శ్రీశైలం గా వీరాజిల్లుతున్నటు వంటి నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నది. బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం ఉదయం ఉత్సవాల ముఖ్య ఘట్టం ప్రారంభమైనది కార్యక్రమాలను వేద పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షిత అవధాని అర్చకత్వమున డాక్టర్ పి నీలకంఠ శివాచార్య శైవాగమ విశారద వ్యాఖ్యాత బ్రహ్మత్వమున డాక్టర్ పోతలపాటి రామలింగేశ్వర శర్మ ఆలయ ప్రధానార్చకుల పర్యవేక్షణలో శైవాగమ పండితులచే శాస్త్రోక్తంగా అత్యంత వైభవం గా ఉత్సవాల అంకురార్పణ ప్రారంభ మైంది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కార్య క్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాల అంకు రార్పణ పూజా కార్య క్రమాలలో పాల్గొ న్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఉదయం వేదమంత్రోచ్చారణ, యాగ శాల ప్రదక్షిణ,గణపతి పూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పుణ్యాహ వాచనము, పంచగవ్య ప్రాసన, ప్రోక్షణ, ప్రాశన,ఋత్విక వరణము, దీక్షాధారణ, అఖండ స్థాపన, త్రిశూలపూజ, నీరాజనం,తీర్థ ప్రసాద వినియోగ ములు జరిగినవి. సాయంకాలం ఐదు గంటలకు మృత్సంగ్రహణ, అంకురార్పణ, ప్రధాన కలశారాధన, మదనాగ్నిచే అగ్ని ప్రతిష్టాపన, ఆవరణ హోమము, మూలమంత్ర హోమములు, ధ్వజారోహణ, శాల బలిహరణ, నీరాజనం మంత్రపుష్పము, తీర్థం ప్రసాద వినియోగములు నిర్వహించారు. ఆదివారం రాత్రి తెల్లవారితే సోమవారం ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవము నకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినారు. పూజా కార్యక్రమాల అనం తరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆరోగ్యం శాంతి సమృద్ధిగా ఉండాలని ప్రార్థించి నట్లు తెలిపారు బ్రహ్మోత్సవాలకు భక్తులు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించే మహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు. ఉత్సవాలకు తరలివచ్చే లక్షలాదిమంది భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు ఎక్కడ కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పగిడిమర్రి గ్రామంలో నేషనల్ ఓటర్స్ దినోత్సవం

**కనగల్ జనవరి 25, ప్రభాతవార్త:**

జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) ఎన్.ఎస్.ఎస్ యూనిట్6 ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి సైదులు అధ్యక్షతన పగిడిమర్రి గ్రామంలో నేషనల్ ఓటర్స్ డే అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు గ్రామ వీధుల గుండా ర్యాలీగా సాగుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఎన్నికల విలువ, ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని అవసరం వంటి అంశాలపై నినాదాలు చేశారు. “ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కని“, “మై ఇండియా మై ఓటు“ “నోటు వద్దు ఓటు ముద్దు“ “బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది“ వంటి నినాదాలతో గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని, ముఖ్యంగా యువతను ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ




కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ తో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు. గ్రామాల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అర్థవంతంగా జరుపుకుంటూ, ప్రజల్లో ఎన్నికలపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానం, దేవాలయంకు పెయింటింగ్ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనడమే కాకుండా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్6 ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుగోలి జగాల్ రెడ్డి, గోలి నర్సిరెడ్డి ఇటుకల లవేందర్, ఈగల వెంకటరెడ్డి, సింగం సత్తయ్య, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు


## డిండిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### విద్యార్థినుల భారీ అవగాహన ర్యాలీ

**డిండి, జనవరి 25, ప్రభాతవార్త,** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత ఓటర్లపైనే ఉందని డిండి మండల తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కొని డిండి మండల కేంద్రంలో ఆదివారం చైతన్య కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థినులు మండల కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఖిఓటు మన హక్కు దేశానికి రక్షణఖి అంటూ విద్యార్థినులు చేసిన నినాదాలు స్థానికులను ఆలోచింపజేశాయి. ప్రధాన వీధి గుండా సాగిన ఈ ర్యాలీ ఓటు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యా నాయక్ హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య రక్షణకు ప్రతి ఓటు ఎంతో విలువైనదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, అధ్యాపక బృందం,పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త



## జాతియ హాకీ క్రీడాకారుడిని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ టౌన్ జనవరి 25, ప్రభాతవార్త:**



జనవరి రెండో వారంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో జరిగిన జాతీయ స్థాయి హాకీ పోటీల్లో నల్గొండ పట్టణం గొల్లగూడ ప్రాంతానికి చెందిన కుంచం రాకేష్ తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్రీడాకారుడిని అభినందించి మాట్లాడుతూ.. భవిష్యత్తులో కుంచంరాకేష్ కు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుంచం రాకేష్ గౌతమి జూనియర్ కాలేజ్ లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, కేసాని కవిత, రమేష్, అల్లి సుభాష్ గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త**



రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అధిష్టానం సూచించిన పార్టీ అభ్యర్థిని అధికారులు మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఏం ఎల్ ఏ వేముల వీరేశం పార్టీ శ్రేణులకు సూచిం చారు. ఆదివారం వివిధ వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించి మాట్లాడారు. అందరికీ న్యాయం చేస్తానని పార్టీ సూచించిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 25 స్వయం ఉపాధితో ముందుకు సాగుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు ఆదివారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో మెడ్ ప్లస్ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, షాప్ నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజ్ఞానం ప్రకృతిని కాపాడేలా ఉండాలి

ప్రకృతి వైద్య సలహాదారు అప్పారావు




బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త

:విజ్ఞానం అనేది ప్రకృతిని నాశనం చేయడం కాకుండా ప్రకృతిని కాపాడేలా ఉండాలి అని ప్రకృతి వైద్య సలహాదారు అప్పారావు తెలిపారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్లో ఆదివారం విజ్ఞాన ప్రదర్శనను, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవిత కాలంలో కోరుకునేవి ఆరోగ్యం, ఆర్థిక, ఆనందం అని అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలడని అన్నారు. సైన్స్ రెండు రకాలని వ్యాపార సైన్స్, సహజ సైన్స్ అని విజ్ఞానం మానవజాతిని కాపాడేందుకు ఉపయోగపడాలని తెలిపారు. ప్రాణాధారమైన గాలినీరు ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. శాస్త్ర సాంకేతికత మానవాళికి అవసరమే కానీ అది ప్రకృతి విధ్వాంసం చేయకుండా ఉండాలని చెప్పారు. ప్రకృతికి దగ్గరగా ఉన్న జీవజాతులు సంతోషంగా ఉండగా ప్రకృతికి దూరంగా ఉన్న మానవాళి ఎన్నో బాధలకు లోనవుతున్నారని తెలిపారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఆర్. పల్లవి గుప్తా రెడ్డి మాట్లాడుతూ ఇంద్రియానామ్ నయనం ప్రధానం అనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం శాస్త్ర సాంకేతికత, ఆరోగ్యం, మన సంస్కృతి, జానపద కళలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు గత 33 సంవత్సరాలుగా పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకంలో ఉన్న విషయాలు కాకుండా ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం కోసం సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ నాగలక్ష్మి, సైబర్ ఇన్చార్జ్ రామ్ కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయండి సహకరిస్తా

.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

వలిగొండ జనవరి 25 ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా, కలిసికట్టుగా పనిచేయండి సహకారం అందిస్తానని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాందాపురం గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసాం. అదేవిధంగా మండలంలోని 14 గ్రామపంచాయతీలలో పది లక్షల రూపాయలతో మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం సర్పంచులు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజయ్య లను అభినందించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని



విరాళంగా ఇచ్చిన సోలిపురం ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వలిగొండ పట్టణంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలి ఉపసర్పంచ్ మలుగ మాధవి, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు, ఏపీఎం అంజయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాయకులు బత్తిని లింగయ్య సహదేవ్, ఏమే మల్లేశం,పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలి

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్

బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త:

యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న అన్నవరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్ తో కలిసి క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించడం వల్ల గ్రామాలలో యువత మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడి గ్రామాభివృద్ధికి దోహదమవుతుందని అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహిస్తే రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామస్తులు క్రీడా పోటీలకు సహకరించిన వాళ్లకు సన్మానం చేసే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచాల రవి, ఆల్వ సత్తి రెడ్డి, ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, నాయకులు పంజాల విజయ్ గౌడ్,



రావుల నవీన్, పంజాల బాలరాజ్ గౌడ్ , పంజాల వెంకటేష్ గౌడ్ , మక్తాల శ్రీశైలం గౌడ్, ఏలిమినేటి సుమన్ రెడ్డి, మంచాల కుమార్, తుమ్మేటి బాలకృష్ణ, దండెబోయిన స్వామి యాదవ్, రాపాక జంగయ్య, ఎలిమినేటి శంకర్ రెడ్డి, నోముల మధుసూదన్ రెడ్డి , మంచాల రాజు, రమేష్, అల్వాల కాటం, తిక్క బాలరాజు, నిర్వహకులు దొరగండ్ల ప్రవీణ్, మంచాల ప్రవీణ్, అరుణ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో ఎంఎస్ఎన్ కంపెనీ సహకారంతో కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పాలకవర్గం సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కాలనీవాసుల సౌకర్యార్థం ఎంఎస్ఎన్ కంపెనీ సహకారంతో కమిటీ భవన నిర్మాణానికి గతంలోని పనులు చేపట్టిన కొన్ని అనివార్య కారణాలవల్ల పనులు ఆగిపోవడంతో తిరిగి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు పంజాల ప్రవీణ్, ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, సోమ శివకుమార్, కాసుల మహేష్ గౌడ్, పిట్టల శ్యామల శ్రీనివాస్, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, పాశం మహిపాల్ రెడ్డి, రొడ్డ శ్రీను నారగోని మహేష్ గౌడ్, పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి. మోహిన్, తుమ్మల నరసింహారెడ్డి, దేవరుప్పల శ్రీధర్, పొట్ట నరసింహ, పొట్ట నవీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.






## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త



:క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి క్రికెట్ క్రీడలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా పొట్టోల్ల శ్యామ్ గౌడ్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నేటి సమాజంలో యువతకు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందించుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ కొలను వాణి కృష్ణారెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గూడూరు మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరించాలి

బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు గ్రామంలో గ్రామ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం 31వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెంట బోయిన భాను శ్రీ వేణు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, వార్డు సభ్యులు ఆరుముల్ల లావణ్య శ్రీకాంత్, కనుక బోయిన కిషోర్, బొడ్డు రజిత భాస్కర్, మంద భాస్కర్, కడెం వెంకటేష్ , కడెం సంపూర్ణ కిరణ్, మాజీ సర్పంచ్ శివగళ్ళ ఇస్తారి, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు ముల్గారం పాండు, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, పంజాల శ్రీనివాస్ గౌడ్, బొడ్డు శివ బాబు,చింతకాయల బాలయ్య, మంద ఆనంద్, బండమీది భారత్, చిన్నగల్ల రాము, ముల్గరం యశ్వంత్, బూడిది పండు, బత్తుల దీపక్ తదుపరులు పాల్గొన్నారు.

## వార్తాపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్ సింగ్, శృతి

జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వార్త దినపత్రిక క్యాలెండర్ను శనివారం ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్ సింగ్, స్మృతిలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి భయాలు లేకుండా నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందుతున్న వార్తాపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలు, క్రీడలు, వినోదం, స్థానిక మరియు అంతర్జాతీయ సంఘటనలతో పాటు ఆర్టీసీ కి సంబంధించిన అనేక వార్తలు వెలుగులోకి తెస్తున్న వార్త సిబ్బందికి, వార్త యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ వార్తాపత్రిక రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## బిల్డింగ్ పెయింటింగ్ కార్మికునికి సహాయం అందజేత

మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త

కార్మికులందరూ సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక బిల్డింగ్ పెయింటింగ్ అడ్డా వద్ద సుందర్ నగర్ కు చెందిన పెయింటర్ యాట కలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ సిఐటియు సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు. ఆపద సమయంలో సంఘం ఆదుకుంటుందని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, బి ఎం నాయుడు, యాదగిరి, మంద రాజు,యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, ఎస్సీ నాయక్, బుచ్చిబాబు, కలమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

### అధ్యక్షులు అజరుద్దీన్

మిర్యాలగూడ, జనవరి 25

మున్సిపల్ ఎన్నికల్లో మిర్యాలగూడ 48 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజారుద్దీన్ కోరారు. ఆదివారం స్థానిక రాజీవ్ భవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు చేరవేయాలన్నా రు.




విత్ ఐ.వై.సి. యాప్ లో ప్రతి ఒక్కరు వారి యువజన కాంగ్రెస్ కార్యక్రమాలు,పార్టీ కార్యక్రమాలను అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పర్వేజ్ ఖాన్,మండల అధ్యక్షులు పొట్టేపాక వినయ్, గాలం వేణు,చింతకాయల సురేష్,మహేష్ యాదవ్,చంటి(వెంకన్న) ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోదాటి అనిల్,జాన్సీ అమర్ చౌదరి, సతీష్ నాయుడు,పట్టణ ఉపాధ్యక్షులు పోలిశెట్టి అజయ్,చిన్న రాజు,నాగరాజు,మాతంగి సంజీవ, మొండికత్తి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఫైనల్ లో.. రెవెన్యూ జట్టు విజయకేతనం

మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బందితో కలిసి నిర్వహించిన క్రికెట్ పోటీలలో రెవెన్యూ టీం ఫైనల్ లో విజయం సాధించి సత్తా చాటింది. మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్ లో గల లియో స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ టిఎన్జీవోస్, రెవెన్యూ జట్ల మధ్య జరగగా రెవెన్యూ క్రికెట్ జట్టు క్రీడాకారులు ప్రతిభను కనబరిచి విజయం సాధించారు.టిఎన్జీవోస్ జట్టు రన్నర్ గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ టీం సభ్యులు,టిఎన్జీవోస్ సభ్యులు శాలువాలతో సన్మానించారు.



రెవెన్యూ క్రికెట్ టీం సభ్యులు అనిల్, రామకృష్ణ, అఖిల్, సతీష్, టీఎన్జీవో ఎస్ క్రికెట్ టీం సభ్యులు సైదులు గంగపుత్ర, నారాయణస్వామి, మధుసూదనా చారి, జానీపాష, అజీముద్దీన్, కృష్ణ, రాహుల్ రామకోటి, వేణు, రంజిత్, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమ

సూర్యాపేట టౌన్ జనవరి 25, ప్రభాతవార్త:

పేద ప్రజలకు అతి తక్కువ ధరలో మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ పాత విజేత హోటల్ సమీపంలో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం కార్డియో (గుండె) విభాగంను ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కాలంలో హృద్రోగ సమస్యలు ఎక్కువవుతున్నాయని ముందుగానే గుండె జబ్బులను గుర్తించడానికి టుడిఈకో,ఇసిజి పరీక్షల ద్వారా గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వినూత్న హాస్పిటల్ లో గుండె విభాగం ను ఏర్పాటు చేయటం శుభపరిణామమని అన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ గతంలో గుండె జబ్బులు వస్తే హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వెళ్లేవారని ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా సూర్యాపేట ఆరోగ్యవంతమైన సమాజంగా, మెడికల్ హబ్ గా ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎప్పుడు వైద్య పరంగా సపోర్ట్ గా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి పది రోజుల వరకు ఓపి, గుండె పరీక్షల మీద 50!! తగ్గింపు ఉంటుందని గుండె జబ్బులతో బాధపడేవారు, గుండె పరీక్షలను చేయించుకోవాలనుకునేవారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, వినూత్న సూపర్ స్పెషాలిటీ గుండె వి భాగం నిపుణులు డాక్టర్లు సింహచల వరప్రసాద్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్ అహ్మద్, డాక్టర్ మీలా సందీప్, వినూత్న హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు నగేష్, మధుకర్, కమలాకర్, మల్లారెడ్డి, జి, రాజు, తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే బిఎల్ఆర్ రథసప్తమి పూజలు



మిర్యాలగూడ, జనవరి 25. ప్రభాత వార్త:.

నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో గల అతి ప్రాచీనమైన బౌద్ధమగుళ్ల వద్ద వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని పవిత్ర కృష్ణా నదిలో ప్రాతఃకాల స్నానమాచరించి సూర్య భగవానునికి ఆర్ఘ్యా న్ని సమర్పించి దేవాలయంలో అభిషేకమాసంలో పాల్గొని సకల జగత్తుకు శక్తి ఆరోగ్యం తేజస్సు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంతో నిరుపేద కుటుంబానికి తీరని నష్టం



జాజిరెడ్డిగూడెం, జనవరి 25 (ప్రభాతవార్త):

అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన నీలం సత్యనారాయణ నివాసంలో ఆదివారం విద్యుత్ సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యం, బట్టలు, వంట సామగ్రితో పాటు నగదు డబ్బులు, బంగారువెండి వంటి విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోయి భారీ ఆస్తి నష్టం సంభవించింది. మంటలు చెలరేగిన సమయంలో కుటుంబ సభ్యులు బయట ఉండటంతో ప్రాణాపాయం తప్పినప్పటికీ, జీవనాధారమైన ఇంటి సామగ్రి అంతా దగ్ధమవడంతో కుటుంబం కన్నీటిపర్యంతమైంది. తాము నిరుపేద కుటుంబమని, ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో పూర్తిగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని నీలం సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆస్తి నష్టాన్ని అంచనా వేసి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

## నరసమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త:

మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన గొలనుకొండ నరసమ్మ కుటుంబానికి సర్పంచ్ నవ్య శృతి అరవింద్ తనవంతు ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేయగా ఆదివారం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, వార్డు సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్ నాయకులు అల్వాల కాటమయ్య గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఎలిమినేటి సుమన్ రెడ్డి, దండెబోయిన స్వామి యాదవ్, తుమ్మేటి బాలకృష్ణ యాదవ్,మారబోయిన సురేష్, దరవత్ నర్సింహా నాయక్ పంజాల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతిపై సిట్టింగ్ జడ్జి విచారణ జరపాలి





**రాజేష్ మరణంపై ఆధారాలు చూపిస్తున్నా చర్యలు తీసుకోరా**
**సీఐ పై చర్యలు తీసుకుని ఎస్సై సురేష్ రెడ్డిని వదిలేస్తారా**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజేష్ మృతిపై స్పందించాలి**
**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 25, ప్రభాత వార్త** : కోదాడ కు చెందిన కర్ల రాజేష్ మృతి కేవలం పోలీసుల అక్రమ నిర్బంధం, చిత్రహింసల వల్లే జరి గిందని, ఎమ్మా ర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరో ంచారు. ఆదివా రం హుజూర్ నగర్ పట్టణము లోని పద్మశాలి భవనం లో నిర్వహించిన అఖిలపక్ష నాయ కులు సమావేశంలో మాట్లాడు తూ కర్ల రాజేష్ మృతికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని బాధి తుల తరపున కుటుంబ సభ్యు లు నాయకులు తెలుపుతున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించా రు. ఈ ఘటన పై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడా లని ఆయన డిమాండ్ చేశారు. పలువురు అఖిలపక్ష నాయకు లు మాట్లాడుతూ దర్యాప్తులో పారదర్శకత ఉండాలని విచార ణ కమిటీ లో సూర్యాపేట జిల్లా కు చెందిన ఏ ఒక్క పోలీస్ అధికారి (హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు) సిట్ బృందం లో ఉండ కూడదని వారు డిమాండ్ చేశా రు. ఇతర జిల్లా కు చెందిన నిష్ప క్షపాత, నిజాయితీ అధికారుల తో విచారణ జరిపించాలని డి జి పి ని కోరారు. అలాగే ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఈ ఘటనపై జుడిషియల్ ఎంక్వయి రీ జరిపించాలని ముక్తకంఠంతో కోరారు. ....మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మోనం వీడాలి... జిల్లా నుండి ప్రాతినిధ్యం వహి స్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయం లో ఎందుకు మోనంగా ఉంటున్నారో చెప్పా లని వారు ప్రశ్నించారు. గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఉన్నప్పుడు, ఆయన గెలుపు కోసం తామంతా ఎంతో కృషి చేశామని అన్నారు. గతంలో మరియమ్మ లాకప్ డెత్ జరిగి నప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి పోలీసుల అక్రమాల కు వ్యతిరేకంగా పోరాడామని, గవర్నర్, ముఖ్యమంత్రికి లేఖలు కూడా రాశామని వారు గుర్తు చేశారు. అప్పుడు స్పందించి ముందుండి పోరాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు తన సొంత జిల్లాలో ఒక యువకుడు మృతి చెందితే ఎందుకు ఖండిం చడం లేదని అఖిలపక్ష నాయకు లు మండి పడ్డారు. కుల వివక్ష పై ఆరోప ణలు రాజేష్ మృతికి కారణమై న ప్రధాన నిందితుడు సురేష్ రెడ్డి ని కాపాడే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపిం చారు. లాకప్ డెత్ ఘటన కేసు లో బీసీ సామాజిక వర్గాని కి చెందిన సీఐ ని వెంటనే సస్పెండ్ చేసిన అధికారులు, ప్రధాన నిందితుడు ఎస్సై అగ్రవర్ణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో చర్యలు తీసుకోవడా నికి వెనుకాడుతున్నారని ఈ సందర్భంగా జరిగిన చర్చలో మంద కృష్ణ మాదిగ తో సహా పలువురు ఆరోపించారు. ఎమ్మెల్యే పద్మా వతి రెడ్డి ఈ ఘటనపై ఇప్పటి వరకు స్పందిం చకపోవడం బాధాకరమన్నారు. ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాల ని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించా లని, బాధితులకు ప్రభుత్వం, ఉత్తమ్ కుమార్ రెడ్డి అండ గా ఉండి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం త్వరితగతి న స్పందించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తా మని మందకృష్ణ మాదిగ తో సహా పలువురు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు మాజీ ఎమ్ ఎల్ ఏ శానంపూడి సైది రెడ్డి, బొబ్బ భాగ్యరెడ్డి బి ఆర్ఎ స్ నాయకులు జక్కుల నాగేశ్వ రావు, బెల్లంకొండ అమర్ గౌడ్ నాయకులు ధూళిపాళ శ్రీనివా స్, పల్లె. వెంకట్ రెడ్డి, రేపాకుల మురళి, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వ ర్లు జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు, బచ్చలకూరి ప్రసాద్, మంద నాగరాజు, చింత్రియాల నాగ య్య, రెడపంగు వెంకటేశ్వర్లు, ఒగ్గు విశాఖ, చింత్రియాల బాల చంద్రుడు, మంద వెంకటేశ్వర్లు, యడవల్లి చంద్రయ్య, ఇంజ మూరి మల్లయ్య, మీసాల శర త్, గుండ్నెపగు బాబు, యాత వాకిల్ల రాజయ్య, బకరం శ్రీనివా స్ తదితరులు పాల్గొన్నారు.




## జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు సేవా రత్న అవార్డ్స్

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణా నికి చెందిన స్వచ్ఛంద సంస్థ జన చైతన్య ట్రస్ట్ సభ్యులకు ఆదివా రం మిర్యాలగూడ లోని ఎస్ వి గార్డెన్స్ లో జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవ సందర్భం గా నిర్వహించిన కార్యక్రమం లో సేవా రత్న అవార్డులు అందజే శారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న డాక్టర్ మునీర్, ప్రపంచ రికార్డ్ బ్లడ్ డోనర్ (333సార్లు) డాక్టర్ సంపత్ కుమార్, సినీ కమెడియన్ సుమన్ శెట్టి ల చేతుల మీదుగా జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు ఈ అవార్డ్స్ ను అందజేసి అభినందించారు.

## ఘనంగా సూర్యజయంతి అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 25 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూశంభులింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీళ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం రథసప్తమి, సూర్య జయంతి అర్చనలు, ఆరాధనలు, అభిషేకములు, సూర్య నమస్కా రములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయి మహేశ్ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నళ్ళన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటును హక్కును నిజాయితీగా సద్విని యోగం చేసుకోవాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును బాధ్యతగా, నిజాయితీగా సద్వినియోగం చేసుకొని పారదర్శకమైన పాలన కు బాటలు వేయాలని ఆర్డిఓ వీ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినో త్స వం సందర్భంగా అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థాని కులతో కలిసి పట్టణం లో ఓటరు చైతన్య ర్యాలీని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవ త్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా ఫారం6 ద్వారా ఓటర్గ నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం లో రాజకీయ స్వేచ్ఛ ద్వారా లభిస్తున్న ఓటు హక్కు మంచి పరిపాల గలిగిన నాయకులను ఎన్నుకునే అవ కాశం కల్పిస్తుందని ప్రతి ఒక్క రూ ఓటు హక్కును డబ్బు మద్యం ఇతర ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా నిజాయితీగా ఉపయోగించుకోవాలన్నారు. తహసిల్దార్ బండ కవిత, ఎస్సై బండి మోహన్ బాబు లు మాట్లాడుతూ విద్యా ర్థులు చైతన్యం కలిగిన యువత ఓటు హక్కు విషయంలో గ్రామీ ణ ప్రజలను చైతన్య వంతం చేసి ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహసిల్దార్ కే.నాగేందర్, రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థానికులు పాల్గొ న్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం

**నేరేడచర్ల జనవరి 25 ప్రభాతవార్త** నేరేడు చర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారంజాతీయ ఓటర్ దినోత్స వాన్ని నిర్వహించారు నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఆటల పోటీలు , ఓటు అవగాహన కల్పించారు, ఆటలలో గెలుపొందిన వారికి బహు మతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్లుబట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఓటరు తన ఓటును బాధ్యతగా వినియోగించు కోవాలి. సమ సమాజ నిర్మాణంలో ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు ముఖ్య భూమిక పోషించాలన్నారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి షేక్ యూసఫ్ మాజీ అధ్యక్షుడుకందిబండ శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, చిలక రాజు శ్రీను ఉపాధ్యాయులు మాతంగి. సైదులు, కట్టా వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీలత, కానిస్టేబుల్ వి. ఆనంద్ మెప్మా సిబ్బంది ఉష, నాగలక్ష్మి, కళ్యాణి, సరిత, నూతన ఓటర్లు మేఘన, రమ్య, సంధ్య, శ్రావణి, శేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు




## నేడు ధర్మకర్తల ప్రమాణస్వీకారం

**మేళ్ళచెరువు జనవరి 25 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణ ములో 26వ తేది సోమవారం రోజున ఆలయ నూతన ధర్మకర్తల ప్రమాణసీకారోత్స వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆదివారం కార్యనిర్వహణ అధికారి నాగేళ్ళ శంభిరెడ్డి తెలిపారు. గ్రామపెద్దలు, భక్తులు, మహాశివరాత్రి జాతర కమిటీల సభ్యులు పాల్గొనాలని కోరారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం



**హుజూర్ నగర్ రూరల్, జనవరి 25,ప్రభాతవార్త** హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ 1 ,2 విభాగం లోని వాలిటీర్ల ఆద్వర్యం లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ లో భాగంగా మండలం లోని మర్రిగూడెం గ్రామ ప్రజలకి ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు . ఆదివారం 16 వ నేషనల్ ఓటర్ల దినోత్స వ సందర్భంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు . ఓటు మన దేశ భవిష్యత్తును రూపొందించడానికి రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ శక్తినిచ్చే హక్కు అని వివరించారు. 18 ఏళ్ళు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్1 ప్రోగ్రాం ఆఫీసర్ బి నాగార్జున, ఎన్ ఎస్ ఎస్ యూనిట్2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ బాలరాజు , యోగి , డా బి ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాక్టో సైదా నాయక్ , వాలంటీర్లు పాల్గొన్నారు .

## నైపుణ్యం వెలికి తీసేందుకు పోటీలు దోహదం



రాజాపేట, జనవరి 25 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పోటీలతో యువతలోని క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు దోహదపడడంతోపాటు గ్రామాల్లో మరింత స్నేహ సంబంధాలు వృద్ధి చెందుతాయని సర్పంచి భీమ గాని రూప బాల నర్సయ్య అన్నారు. ఆదివారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో సమ్మక్కసారక్క దేవాలయ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్, వాలీబాల్ పోటీలు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ పోటీలు స్నేహ వాతావరణం లో ఎంతో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. యువతలో క్రీడా ఉత్తేజాన్ని నింపడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో యువకులు ఎంతో ఆసక్తితో తమ ప్రతిభను చాటుతున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో యువత కేరింతల మధ్య ఈ క్రీడా పండుగ ఎంతో వైభవంగా జరుగుతోంది. చల్లూరు గ్రామానికి చెందిన 6 క్రికెట్ జట్లు, 5 వాలీబాల్ జట్లు పోటీలలో పాల్గొంటున్నట్లు సర్పంచి భీమగాని రూప బాల నర్సయ్య తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



ఆలేరు, జనవరి 25, ప్రభాతవార్త :

ఆలేరు పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షురాలు చింతకింది రేణుక, పట్టణ కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు రాపెల్లి విక్రమ్ నేత, బీజేపీ యువజన పట్టణ అధ్యక్షుడు భోగ శివకుమార్ నేతృత్వంలో 7, 8, 12 వార్డులకు చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా పార్టీలో చేరారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి అంతా బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాడేడు మట్టి కూడా పోయలేదని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ బోట్ల పరమేశ్వర్, హరికృష్ణ, అశోక్, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, కుడే సంపత్, పల్లె మహేష్, రామకృష్ణ, పంతం కృష్ణ, పూల శ్రవణ్, మహిళా పట్టణ అధ్యక్షులు సీసా మహేశ్వరి, కటకం బాలరాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతగా చేగువేరా టీమ్..

ఆలేరు, జనవరి 25,ప్రభాతవార్త:

చిలుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కీ.శే. యాదగిరి జ్ఞాపకార్థం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 7జట్లు పాల్గొని ఉత్కం ఠ భరితమైన మ్యాచ్‌లతో ప్రేక్షకులను అలరించాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జై భీమ్ జట్టు మరియు చేగువేరా జట్టు తలపడ్డాయి. కఠిన పోరాటం అనంతరం చేగువేరా టీమ్ విజేతగా, జై భీమ్ జట్టు రన్నర్‌అప్‌గా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా చిలుకు ఫౌండేషన్ చైర్మన్ చిలుకు నిరోషా స్వామి మాట్లాడుతూ. గ్రామ యువత ఐక్యతతో ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు మంచి స్నేహభావంతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల మాట వినుతూ క్రీడలతో పాటు చదువులోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గ్రామంలో ఏ క్రీడా కార్యక్రమం జరిగినా ఫౌండేషన్ తరపున పూర్తి సహాయం, సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు

## జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం



రాజాపేట, జనవరి 25 ప్రభాతవార్త :

ఇటీవల రాజాపేట అంబేద్కర్ నగర్ లో మరణించిన శ్రీరాముల ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు ఆదివారం..జైశ్రీరాం ఫౌండేషన్.. తరుపున 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దాచేపల్లి రాజు, కోయ మధు, గాండ్ల నర్సింగరావు, చింతల కృష్ణ, కుమ్మరి లక్ష్మణ్, సాధనబోయిన శంకర్, ఎర్రగోకుల వినోద్, చిగుళ్ల బీరప్ప, సంగెం వేణు, దోమల అంజి, దేశపండి ప్రసాద్, సట్టు నాని, చింతల సాయి, మల్యాల భరత్, గుర్రం పాండు, కాలనీవాసులు, కృష్ణ, సాయి, ప్రవీణ్, ఖాజా, రాజు, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. గుర్రం నరసింహులు సాయం : శ్రీరాముల ఎల్లమ్మ కుటుంబానికి ఆదివారం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీఆర్ఎస్ నాయకులు గుర్రం నర్సింలు పరామర్శించి బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ చింతల కోటయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ కూతురు లింగం వార్డు సభ్యులు రవిందర్ గుర్రం పాండు గుర్రం శ్రవణ్ చింతల కృష్ణ డాక్టర్ చింతల రవీందర్ ఎర్రగోకుల లక్ష్మయ్య వినోద్ దాస్ సాయికుమార్ కొత్త కనకయ్య గొల్లపల్లి రాజు మేదరి శ్రీకాంత్ గౌడ్ నాగరాజు సాయికుమార్ గడ్డం కృష్ణ దేవి సాయిలు అంబేద్కర్ సంఘ నాయకులు ఉన్నారు. అంబేద్కర్ యువజన సంఘం సాయం: అంబేద్కర్ నగర్ కాలనీ లో ఇటీవల చనిపోయి నశ్రీరాముల ఎల్లమ్మ కుటుంబానికి ..అంబేద్కర్ యువజన సంఘం.. తరుపున ఆదివారం ..5000..రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక సహస్ర పారాయణం

రాజాపేట, జనవరి 25 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణం చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ వెంకటేశ్వర, లలితా సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలు సామూహికంగా చేశారు అనంతరం దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగింది

## అందరి మద్దతుతోనే అధ్యక్షునిగా నియమించబడ్డాను

రాజాపేట, జనవరి 25 ప్రభాతవా

అందరి మద్దతుతోనే మెజార్టీ సభ్యుల ఆమోదంతోనే మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా నియమించబడినట్లు పాము కుంట గ్రామ సర్పంచ్ రంగా నరేష్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియమితులైన తనని 24 న,జరిగిన కార్యక్రమంలో మొదటగా అధ్యక్షుని గా సన్మానం చేసినారని, ఈ విషయంలో మండల పరిషత్ అధికారులు వెనక్కు తీసుకున్నట్టు వ్యాఖ్యానాలు ఆబద్ద కల్పనలు చెప్పినారన్నారు. ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, నిరాధార ఆరోపణలు చేస్తే పరిణామాలు మంచివి కావని రంగా నరేష్ గౌడ్ హెచ్చరించారు.


## ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించాలి

రాజాపేట జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించాలని రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ సర్పంచి పల్లె సంతోష్ గౌడ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరల సందర్భంగా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని అందుకు అవసరమైన మెయింటెనెన్స్ నిధులను వెంటనే మంజూరి చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దాదాపు రెండున్నర సంవత్సరాల నుండి జనరల్ బాడీ సమావేశాలు లేకుండా అధికారుల పనితీరు ప్రజల సమస్యల పరిష్కారం గ్రామంలో నెలకొన్న ఇబ్బందుల పరిష్కారం కావడంలేదని, అందుకోసమే మండల స్థాయి అన్ని శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ లతో కూడిన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. ఎంతో నమ్మకంతో సర్పంచులుగా గెలిపించిన ప్రజలకు అన్యాయం చేసిన వారమవుతామని, గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడతాయని ఆయన అన్నారు. అందుకోసం ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి చొరవ చూపాలన్నారు.




## ఘనంగా 16వ జాతీయ ఓటర్ దినోత్సవం



ఆలేరు, జనవరి 25, ప్రభాతవార్త :

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మై ఇండియా మై ఓట్ నినాదంతో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్ ప్రదివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వలిగొండ తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ. 18 సంవత్సరాల నిన్నే ప్రతి పౌరుడైన వ్యక్తి తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును ప్రతి ఎన్నికల్లో వంద శాతం వినియోగించుకోవాలని అన్నారు అనంతరం కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ వినయ్ ఆర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలు ఆల్ నియోజకవర్గంలో అత్యధిక పూర్వకతి సాధించిన స్థానిక బిఎల్ఓ లకుప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, అశోక్,ఆర్ ఐ పూర్ణ చందర్, భద్రయ్య,జి పి లో యాదయ్య, జహంగీర్,బి ఎల్ ఓ జాన్సీ, అనురాధ పాల్గొన్నారు.

## సామూహిక ప్రతిజ్ఞ, జాతీయ ఓటర్ దినోత్సవం



రాజాపేట, జనవరి 25, ప్రభాతవార్త:

జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం రాజాపేట లో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్లకు పైగా ర్యాలీ జరిగింది. శ్వేత వర్ణ దుస్తులు, టోపీలు ధరించి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ జరుపగా అంగన్వాడీ టీచర్లు, జర్నలిస్టులు, అన్ని పార్టీల నాయకులు వర్తక వ్యాపారులు యువకులు, స్వచ్ఛంద సంస్థల వారు ఉద్యోగులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు లెక్చరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద మనవహారం తో సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వల్లపు ప్రదీప్ మాట్లాడుతూ ఓటు హక్కు మన రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధమని, ప్రతి ఓటు విలువైనదని శక్తివంతమైనదని ఓటు హక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు, ఓటు హక్కుతో మంచి నాయకుని ఎన్నుకుని దేశ భవిష్యత్తును నిర్మించుకుందామని కోరారు. తహసిల్దార్ ప్రదీప్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పల్లెపాటి నర్సింలు, ఏపిఎం మురహరి, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, అంగన్వాడీ టీచర్లు పార్వతి, భారతి, చంద్రకళ తదితరులు ఉన్నారు. కార్యక్రమం విజయవంతం పట్ల తహసిల్దార్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.

## పాముకుంటలో ...

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం పాముకుంట గ్రామంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాముకుంట గ్రామ సర్పంచ్ రంగ నరేష్, పాముకుంట బిఎల్వోలు రాపోలు శాంత,, బత్తిని కృష్ణ లీల, పాముకుంట నాలుగో వార్డు సభ్యులు రంగ నరేష్, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి

**సూర్యాపేట, జనవరి 25, ప్రభాతవార్త: 18**

సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం6 ద్వారా ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారుభారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం



కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేసున్నాము,అదనపు కలెక్టర్ కె సీతా రామారావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యం లో ఓటు హక్కు ముఖ్యమైనదని, బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని అలాంటి ఓటును స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, డీఈఓ అశోక్, సామాజిక పర్యావరణవేత్త దుచర్ల సత్యనారాయణ, తాసిల్దార్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల, కాలేజీ విద్యార్థులు,ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ క్యాడట్లు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా అఖండ శ్రీ సూర్యనారాయణ రథ సప్తమి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 25 (ప్రభాత వార్త):**

సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, తిమ్మాపురం కొండలలో వెలసిన అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథ సప్తమి వేడుకలు ప్రాతఃకాలం బ్రహ్మ ముహూర్తం నుండే భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం మరియు రథ సప్తమి పవిత్ర దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, ప్రసాదం వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం, భజన కార్యక్రమాలు, హనుమాన్



చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తజన సందోహంతో క్షేత్రం పరిసర రహదారులన్నీ ట్రాఫిక్ జామ్‌కు గురికాగా, నాగారం సీఐ నాగేశ్వర్, అర్వపల్లి ఎస్సై ఈట సైదులు ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను సజావుగా నియంత్రించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది.మొత్తంగా రథ సప్తమి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తి భావాలతో ఘనంగా ముగిశాయి.

# అర్వపల్లి శ్రీ యోగనంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

**జాజిరెడ్డిగూడెం: జనవరి 25 (ప్రభాత వార్త):**




జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి శ్రీ యోగనంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఐమాక్స్ లైట్స్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ధరూరి యోగనంద చార్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగనంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, కాసర్లపాడ్ సర్పంచ్ మంచాల రామూర్తి, కొమ్ముల సర్పంచ్ కుంటిగోర్ల శ్రీను తదితర సర్పంచ్‌లు, దేవస్థాన డైరెక్టర్లు జెల్రిపోతుల సోమయ్య, బిరవోలు శ్రీధర్ రెడ్డి, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఆత్మతో ముందుకు సాగాలి

**సర్పంచ్ విద్యాసాగర్**

**జాజిరెడ్డిగూడెం, జనవరి 25 (ప్రభాత వార్త):**




అర్వపల్లి గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీను గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక హక్కులను కల్పించిందని, ప్రజలు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతో పాటు తమ విధులను కూడా బాధ్యతగా నిర్వర్తించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పౌరుల చైతన్యం అవసరమని, గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ ఆత్మను గుర్తు చేసుకునే

# ఉత్తమ్ ,పద్మావతీ రెడ్డి కు క్షమాపణ చెప్పాలి



**కీసర సంతోష్ రెడ్డి**

**మోతె , జనవరి 26 ప్రభాత వార్త.**

.అవినీతి రహిత పాలనందిస్తున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై విమర్శలు చేయడం హాస్యాస్పధమని , ఈ వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు .ఆదివారం మోతె మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేరుతో పేదలకు అందాల్సిన చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వకుండా, అదే పేరుతో ఉన్న అనుచరుల ఖాతాలకు మళ్లించి కోట్ల రూపాయలు డ్రా చేసిన ఘోరమైన స్కామ్ జరిగిందన్నారు. ఆ స్కామ్‌లో అసలు సూత్రధారులను కాపాడేందుకు సామాన్యులను బలిపశువులను చేసిన బాధ్యత అప్పటి అధికార పార్టీదేనని ఆరోపించారు.అధికారం ఉన్నప్పుడు అక్రమాలకు అండగా నిలిచినవారే, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత దళితులపై ప్రేమాభిమానాలు చూపుతున్నట్లు నటించడం శవ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాజేష్ మరణంపై నేడు నీతులు మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతీ రెడ్డి విమర్శించే ముందు, తమ హయాంలో జరిగిన దోపిడీకి సమాధానం చెప్పాలని బొల్లం మల్లయ్య యాదవ్ ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముధిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మైనంపాటి గురువారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొరెపెల్లి విక్రమ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, కటికం బాలకృష్ణ, నూకల అజిత్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**తుంగతుర్తి . జనవరి 25. ప్రభాత వార్త**

రథసప్తమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయం ముంగిట రథం ఆకారంలో ముగ్గులు వేశారు. సూర్యభగవాన్ని స్మరిస్తూ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారి కాటూరిరామాచార్యులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది



**తుంగతుర్తి . జనవరి 25. ప్రభాతవార్త**

దేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయం లాంటిదనీ తహసిల్దార్ దయానందం అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. ఓటు అనేది 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ పరిపాలనకు మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు ఉపయోగపడుతుందని ఈ ఓటును వృధా చేయవద్దని అన్నారు. ఉత్తమ నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటే కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాలి

**తుంగతుర్తి . జనవరి 25.ప్రభాతవార్త**



తుంగతుర్తిలోని 234 బూత్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్ ను బీజేపీ శ్రేణులు ఆదివారం వీక్షించారు. మన్ కీ బాత్ వల్ల దేశాల్లోని మారుమూల గ్రామాల్లో జరుగుతున్న విశేషాలు, మానవ అభివృద్ధి, ఆలోచనలు బయటకు తెలుస్తాయని సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలు చైతన్యవంతులుగా ఉండాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

సూర్యాపేట టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:

జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది అని ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వరికుప్పల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం జమ్మిగడ్డ లో జిల్లా జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జనసేన పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఒక జనసేన కార్యకర్త 100 మందితో సమానమని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ సూర్యాపేటలో అన్ని మున్సిపాలిటీలో పోటీ చేస్తుందని అన్నారు. 2014 లో నల్గొండ జిల్లా ఎంపీగా పోటీ చేశానని స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సర్పంచులు 55 స్థానాలు జనసేన పార్టీ గెలిచిందని అన్నారు.



జనసేన పార్టీ నుండి 15 మంది లాయర్లు మనకు అందుబాటులో ఉంటారని ఎవరు ఎన్ని కేసులు పెట్టిన భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. సూర్యాపేట జమ్మిగడ్డ లో జిల్లా జనసేన పార్టీ నాయకులు ఏవి రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమైన విషయమని అన్నారు. పలు పార్టీల నుండి 300 మంది జనసేన పార్టీలో పార్టీ కండువా కప్పుకుని వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పిఓసి రామగిరి శివ సాయి, అనుమియా, శంకర్ నాయక్, రవి, ప్రసాద్, తేజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మృతి చెందిన లేగ దూడ

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలం రాళ్ళ జనగాం గ్రామానికి చెందిన రైతు దండ బోయిన చంద్రయ్య కు సంబంధించిన లెగదూడపై పులి దాడి చేసి చంపింది. ఆదివారం ఉదయం బాయి వద్ద ఉన్న లేక దూడను చూసిన రైతు ఆందోళన చెందారు. పులి దాడి చేసినట్లు ఆనవాలు వున్నాయి. ఈవిషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన లేక దూడ రైతు ను పరామర్శించి ఓదార్చారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వ్యవసాయ పనుల కోసం బావుల వద్దకు వెళ్లే రైతన్నలు ఉదయం, సాయంత్రం తొందరగా ఇంటికి చేరుకోవాలని ఆయన సూచించారు. పులి రాత్రి పూట మాత్రమే తిరుగు తుందని, అవసరమైతే డ్రోన్ కెమెరాలు ఉపయోగించి పులిని పట్టుకుంటామని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో ఉండాలని ఆయన అన్నారు. గతంలో రాజాపేటలో కూడ పులి ఆవుదుడా ను చంపేసిందని ఆయన గుర్తు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. రాజాపేట, రాళ్ళజనగాం ,



తుర్కపల్లిగ్రామాలలో తిరిగి ప్రజలను భయం భ్రాంతులనూ గురి చేస్తుందని ఆయన అన్నారు. అవుదుడను చంపిన ఘటనలో ఆ యజమానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆ గ్రామ సర్పంచ్ నాగరాజు, వెటర్నరీ డాక్టర్, పోలీస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలి

రామన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త

విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలని రామన్నపేట సర్పంచ్ గరికె సత్యనారాయణ కోరారు. 197476 సంవత్సరంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జి ఆర్ ఎం పక్షాన లో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల క్రితం చదివిన 60 మంది విద్యార్థులు ఒకే చోట చేరి తమ ఏపీ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రామిని కైలాసం, గోదాసు అంజయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రామిని కైలాసం, గోదాసు అంజయ్య లు మాట్లాడుతూ చదువు నేర్పిన అర్థ శతాబ్దం దాటిన కూడా గురువులను గుర్తు చేసుకున్న శిష్యులు దొరకడం సంతోషదాయకమని వారు తెలిపారు. అనంతరం వారి బ్యాచ్కు సంబంధించిన నూతనంగా ఎన్నికైన సర్పంచులైన కొమ్మాయిగూడెం



సర్పంచి మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పించిన విద్య వల్ల రాణించి సమాజ సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోదాసు గోపాల్, గోదాసు మల్లేశం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోదాస రవి, రిటైర్డ్ ఈఈ సురేందర్ రావు, పూర్వ విద్యార్థులు అయోబ్ ,బట్ లక్ష్మణ్ ,ఏ భద్రయ్య జయసింహారెడ్డి, డి ఈ బండ వెంకటేశ్వర రెడ్డి బట్టే విశ్వనాథ్ ,,రామ భిక్షపతి వై డి ఆజార్ కాలేరు పున్నయ్య ,ఏ రమేష్ ,లవణం చంద్రశేఖర్ ,మురళీధర్ భగవంతం,రాములు తదితరులు పాల్గొన్నారు

## యువత ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**

భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త:

16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి హాజరై ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నూతనంగా ఓటు హక్కు పొందిన వారితో ప్రతిజ్ఞ చేయించి ఓటరు కార్డులు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహశీల్దార్ అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గాదరి రామలింగం, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, బిఎల్ వోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మేడి హరికృష్ణ

చిట్యాల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త

:చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద



సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ గత కొన్నేళ్లుగా చేస్తున్న సామాజిక విశిష్ట సేవలకుగానూ జనయేత్రి ఫౌండేషన్ ఆయనను ఉత్తమ సేవా పురస్కారంకు ఎంపిక చేసింది. ఆదివారం మిర్యాలగూడలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద సేవాసంస్థల ఆత్మీయ సదస్సులో సినీ హాస్య నటుడు సుమన్ శెట్టి చేతుల మీదుగా హరికృష్ణ ఉత్తమ సేవా పురస్కారం పత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈపురస్కారానికి ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈఅవార్డుతో తనపై మరింత సామాజిక బాధ్యత పెరిగిందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, వరల్డ్ బ్లడ్ రికార్డ్ అవార్డు గ్రహీత సంపత్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.




## హెల్మెట్ సీట్ బెల్ట్ లతో ప్రాణ రక్షణ



మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త

హెల్మెట్ సీట్ బెల్ట్ లు ప్రాణరక్షణ కవచంలా భావించాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర రాజు అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులతో పాటు సంస్కారం ఇవ్వాలని సూచించారు.ఎస్వీ గార్డెన్ లో జరిగిన జనయేత్రి ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవ సభలో సంపత్ కుమార్ మాట్లాడుతూ యువత రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. హాస్య నటులు సుమన్ శెట్టి మాట్లాడుతూ గతంలో డాక్టర్లే దేవుళ్ళుగా భావించేవారని పేదలకుసేవ చేసే వారే నిజమైన దేవుళ్లని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్, తొలి మహిళా ఆడియో ఇంజనీర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ సాజిదా ఖాన్, లింగారెడ్డి, అజ్మత్ ఖాన్, శ్రీనివాసరావు, బాల్ రెడ్డి, హనుమంతరావు, కృష్ణ, దయాకర్ రెడ్డి నరసింహ, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం

యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:

16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించి ఆదివారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించిన ఎన్నికల అధికారులు,సిబ్బంది,ఎన్నికల నిర్వహణ లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.సమిష్టి కృషి వల్లనే మన జిల్లా కి ఈ అవార్డు దక్కిందని తెలిపారు.

## బహుమతుల కొనుగోలుకు ఆర్థిక సహకారం

చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త

:గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల బహుమతుల కొనుగోలుకు పాఠశాల హెచ్ఎం శ్రీధర్కు అదే గ్రామానికి చెందిన మర్రి గోపాల్ రెడ్డి ఆదివారం ఆర్థిక సహకారం అందజేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడోత్సవాలు విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయన్నారు. కొత్త అధ్యయనాలకు బహుమతులు సాంకేతిక, భావోద్వేగ పరంగా ప్రాముఖ్యత కలిగివుంటాయని తెలిపారు. ఇవి ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించటానికి ప్రేరణగా ఉంటాయని పేర్కొన్నారు.అదేవిధంగా పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

చింతలపాలెం (ప్రభాతవార్త) జనవరి 25:





జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతా రెడ్డి గోపిరెడ్డి ( ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్ ( ప్రజా జ్యోతి) లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గొల్లపూడి రాకేష్ కుమార్ (వార్త), రమణ (మన తెలంగాణ), సహాయ కార్యదర్శిగా అబ్దుల్ ను, కోశాధికారిగా రాజశేఖర్ రెడ్డిని, గౌరవ అధ్యక్షులుగా యర్రబాటి ప్రసాద్ ను, గౌరవ సలహాదారునిగా మక్బుల్ భాషను, కార్యవర్గ సభ్యులుగా సంజీవరెడ్డి, వీరబాబు, ఉదయ్, నరేందర్ రెడ్డి, మోతిరామ్, నరేష్, హనుమారెడ్డి, నబి రసూల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. తన అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉరుమడ్లలో దోమల నివారణకు ఫాగింగ్

చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో దోమలు అధికంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, పంచాయితీ పాలకవర్గం దోమల బెడద నివారణకు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని వివిధ వీధుల్లో దోమల ఫాగింగ్ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయడంతో పాటు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. దోమల పెరుగుదలకు కారణమయ్యే నిల్వ నీరు, చెత్త తొలగింపులో గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం సభ్యులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## డా. ధైద కు జన చైతన్య పురస్కారం

నార్కెట్పల్లి,ప్రభాతవార్త జనవరి 25



ఆనాధల ఆకలికి చిరునామా, అత్యవసర రక్తదానానికి చిరునామా, ఊరులో ఓటర్ కీ నిజాయితీ నేర్పే చిరునామాగా మారిన మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా ధైద నాగరాజు కీ జనయేత్రి ఫండేషన్ వారు మిర్యాలగూడ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిధిలు మిర్యాలగూడ డి స్ పి రాజశేఖర్ రాజు, ప్రపంచ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ కుమార్,రాష్ట్రపతి అవార్డు గ్రహిత సజీదాఖాన్, సినీ హాస్య నటుడు సుమన్ శెట్టి ఆధ్వర్యంలో జనయేత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షేరిప్ తమ సంస్థ ద్వారా డా ధైద నాగరాజు కీ శిల్డ్ తో సత్కరించారు.సభలో మునీర్ అహ్మద్ షేరిఫ్ మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల కేంద్రం లో ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహించడంతో పాటు జనాలను ధర్మం, నిజాయితీ వైపు నడుపుతూ రాష్ట్ర ప్రజలను చేతన్య పరుతుస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అని అన్నారు.మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 480రోజుల నుండి ఎందరో ఆనాధలకు, బాటసారులకు ఆకలి కీ ప్రతి రూపంగా నిలుస్తున్నాడని కొనియాడారు. 2000మందికి పైగా రక్తం ఇప్పిచ్చి ప్రాణాలను కాపాడిని వ్యక్తి,ఇంతే అభివృద్ధి కొనసాగాలని అనుకుంటే ప్రతి వక్కరు మనం స్వచ్ఛంద సంస్థ కీ చేయూతను ఇస్తే సరిపోతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

మన ఊరు మన పరిశుభ్రతయే...

పాలకవర్గం సంకల్పం సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్





**చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన బాధ్యత గ్రామప్రజలందరిపై ఉందని, చిన్నకాపర్తి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తోందని, ఇందుకు గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యం లో మన ఊరు - మన పరిశుభ్రత (ఇది మన అందరి బాధ్యత) అనే నినాదంతో ఆదివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని గ్రామ పంచాయితీ కార్యాలయం సమీపంలోని ఖాళీ స్థలాన్ని, జ్వాలా యూత్ కమ్యూనిటీ హాల్ పరిసరాలు, ప్రధాన రహదారికి ఇరువైపుల, ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయం ప్రాంగణంతో పాటు గ్రామ ప్రధాన కూడలిలో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ వార్డులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో గ్రామ పంచాయితీ పాలకవర్గం పనిచేస్తోందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరిగా అవసరమని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, మలమూత్ర విసర్జన చేయడం, మద్యం సేవించడం నిషేధమని స్పష్టం చేశారు. ప్రతిఒక్కరూ చిన్నతనం నుంచి వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పాకాల నర్సింహ, రొండి నర్సింహ, వలిగొండ కవిత సత్య నారాయణ, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, రుద్రారపు లక్ష్మణ్, దేశపాక మధు,ఈరమళ్ల దయాకర్, నందిపాటి పార్వతమ్మ బాలయ్య, పెర్క నాగరాజు,మాజీ కోఆప్షన్ సభ్యుడు మిర్యాల జగన్నాధం, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, సీపీఎం నాయకులు రూపని ఇద్దయ్య, బీజేపీ నాయకులు ఆకుల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు వలిగొండ సురేష్, గంధం రవి, పొలిమేర నవీన్, జ్వాలా యూత్ అధ్యక్షుడు దేశపాక శ్రవణ్, కాంగ్రెస్ నాయకుడు అన్నెపు కార్తీక్, గ్రామ పెద్దలు పాలకూరి నర్సింహ, మామిడి నర్సింహ యువత, పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రజకులపై దాడులు అరికట్టాలి

...మొగ్గ అనిల్ కుమార్



**చింతపల్లి జనవరి 25 ప్రభాత వార్త :** గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..ఇదే గ్రామానికి చెందిన బైకని రాములు అనే వ్యక్తి మా రజక బిడ్డ శిరసనగండ్ల శ్రీరాములు వద్ద మూడు సంవత్సరాల క్రితం లక్ష రూపాయలు బదులుగా తీస్కొని నెల క్రితం అడగగా నేను నీకు ఇవ్వను అని డబ్బులు అడిగినందుకు మనసులో పెట్టుకొని దౌర్జన్యం గా ట్రాక్టర్ తో శ్రీరాములు పల్లీలు వెయ్యడానికి వెళ్తుతుంటే మార్గం మధ్యలో కాపు కాసి ట్రాక్టర్ టైర్ బోల్ట్ లు విప్పే పాణ తో తలపై చేతులపై బలంగా కొట్టడం తో గాయలపాలై నడవలేని స్థితి లో కుటుంబ ఆలనా పాలనాకు దూరమయ్యాడన్నారు, ఇట్టి విషయం బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేసి జైలు కు పంపడంతో జిల్లా కలెక్టర్ అతని ఉప సర్పంచ్ చెక్ ఫవర్ రద్దుచేసారన్నారు.ఇది కుల మతాల, రాజకీయ కక్షలు కావని కేవలం డబ్బుల విషయంలో మా రజక బిడ్డపై దాడి చేసారన్నారు. ఇట్టి విషయాన్ని యాదవ సంఘ నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించి రాజకీయ కక్షలుగా చిత్రికరించడం విచార కరమన్నారు. మా రజక బిడ్డ తీసుకున్న అప్పు చెల్లించాలని లేకుంటే మా రజక జాతికి బండకేసి బట్టల మురికి వదిలియడమే కాదు, మా జోలికి వస్తే బండకేసి బాధడం పెద్ద సమస్య కాదన్నారు.అక్కడక్కడా గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, రజక జాతికి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల అఖిల భారత రజక సంఘం తరుపున అన్ని బీసీ కుల సంఘాల మద్దతు కలుపుకుని ఎటువంటి పోరాటం చెయ్యడానికి సిద్ధమన్నారు.ఈ కార్యక్రమం లో రజక సంఘం రాష్ట్ర నాయకులు తేరేటిపల్లి శేఖర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, బొడ్డు నరసింహ, రవికుమార్, యాదయ్య,హరి, సతీష్,జగన్, సైదులు, పాల్గొన్నారు.

## పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 25** రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు మాజీ దేవస్థాన చైర్మన్ మాజీ ఎంపీటీసీ మేకల అరుణరాజిరెడ్డి ఆదివారం బ్రహ్మోత్సవ కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినారని శాంతియుతంగా అధికారుల సూచనలు మేరకు సంయమనం పాటిస్తూ స్వామి దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు ఖమ్మం పాటి వెంకటయ్య, రేగట్టే వెంకటరెడ్డి,గుంటి నరేష్, మేకల కరుణాకర్ రెడ్డి,చీర మల్లేష్, మచ్చ లింగయ్య, బాలమ్ బిక్షం,గౌరీదేవి నరసింహ చారి,మోటే శంకర్, వనం శంకర్,దాసోజు హరీష్, మల్గ శంకర్,పానుగుల శంకర్, వంటేపాక రాంబాబు, మాధగోని శంకర్,కట్ట బిక్షం, వంపు లింగయ్య, మోటి నాగరాజు,వనంమోహన్, దొడ్డి ముత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## భక్తులకు అన్నప్రసాద వితరణ

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 25

చెరువుగట్టు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎల్లారెడ్డి గూడెం ఆర్చ్ వద్దగల శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో బ్రహ్మోత్సవాల కు విచ్చేస్తున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు అమావాస్యకి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవాలు జరిగే వారం రోజులు మొత్తము ఉదయం నుండి సాయంకాలం వరకు ఉత్సవాలకు విచ్చేసే భక్తులందరికీ కూడా అన్న ప్రసాద కార్యక్రమ వితరణ ఏర్పాటు చేస్తామని ట్రస్ట్ నిర్వాహకులు రంగ శేఖర్ నీల సోమయ్య తెలిపారు. కార్య క్రమంలో పసునూరి పాండురంగయ్య భాగ్యమ్మ రాజు ,సంతోషి,మమత తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ ఫలితాల దిశగా అడుగులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాకు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ సమగ్ర కార్యాచరణను అమలుచేస్తోంది. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తుండగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షిస్తున్నారు. 1200 మంది వెనుకబడిన విద్యార్థుల గుర్తింపుజిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల విద్యా స్థాయిని సమీక్షించినవిద్యాశాఖ, విద్యాభ్యాసంలో వెనుకబడిన 1200 మంది విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించింది. వీరికి బేసిక్ కాన్సెప్ట్లు అర్థమయ్యేలా రీమిడియల్ టీచింగ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో 9487 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఇందులో 4640 బాలుర, 4847 బాలికలు ఉన్నారు.

**ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు.**

..వెనుకబడిన విద్యార్థులతో పాటు సగటు విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకుఉదయం 8.00 నుంచి 9.00 గంటల వరకు, సాయంత్రం 4.15 నుంచి 5.15 గంటల వరకుప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతుల్లో ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లిష్ వంటి కీలక సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు.

**ఉపాధ్యాయుల బాధ్యత పెంపు**

...ప్రతి పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్లకు టార్గెట్లు కేటాయించి, విద్యార్థుల పురోగతిపై వారానికి ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారు. బలహీన విద్యార్థుల హాజరు, క్లాస్ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు 200 సైకిల్స్ ను పంపిణీ చేసేలా జిల్లా కలెక్టర్ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారు.

**కలెక్టర్ ప్రత్యేక సమీక్షలు..**

.పదో తరగతి ఫలితాలపై జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ప్రత్యేక దృష్టి సారించి, పాఠశాల వారీగా ఫలితాల విశ్లేషణ, హాజరు శాతం, డ్రాప్‌ఔట్ ప్రమాదంలో ఉన్న విద్యార్థుల గుర్తింపువంటి అంశాలపై అధికారులతో తరచుగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో వచ్చిన ప్రతి ఫలితాలకు ఈ సంవత్సరం మరింత అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కలెక్టర్ అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులను చదువులో వెనుకబడ్డ విద్యార్థుల జాబితాను గుర్తించి ఒక్కొక్కరికి ఒక విద్యార్థిని దత్తత స్వీకరించే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కార్యాచరణ రూపొందించారు.

**పరీక్షల షెడ్యూల్...**

ఈ ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, జిల్లాకు గౌరవం తీసుకొచ్చే ఫలితాలు సాధించడమే మా లక్ష్యం. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈసారి తప్పకుండా మెరుగైన ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:**





ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి పట్టణ పుర విధులగుండా ర్యాలీ నిర్వహించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని , ర్యాలీ లో జిల్లా అధికారులు, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు అందజేశారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి అదృశ్యం

**హత్యకు గురైనట్లు అనుమానం**

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:**

హాలియా పట్టణానికి చెందిన సుంకిరెడ్డి అనసూయమ్మ (65) వృద్ధురాలు శనివారం అదృశ్యమైంది. మహిళను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసులు, బంధువులు అనుమానిస్తున్నారు. వృద్ధురాలి అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న హాలియా పోలీసులు ఆదివారం రంగంలోకి దిగారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలోని రెడ్డి కాలనీలో నివాసముంటున్న సుంకి రెడ్డి అనసూయమ్మ సుమారు ( 65 ) అనే వృద్ధురాలు వ్యవసాయ కూలీ గా జీవనం కొనసాగిస్తుంది. కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులను పోగు చేసుకుంది. కాగా అనసూర్యమ్మ తన వద్ద ఉన్న డబ్బులను పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ఓ చిరు వ్యాపారికి అప్పుగా ఇచ్చినట్లు సమాచారం. అనసూర్యమ్మ శనివారం ఉదయం కూలికి వెళ్ళేందుకు అన్నం బాక్స్ బాక్స్ ను సిద్ధం చేసుకుంటున్న సమయంలో ఫోన్ కు ఓ వ్యక్తి కాల్ చేసి తన వద్దకు రమ్మని చెప్పగా, ఆ విషయాన్ని పక్కనే ఉన్న వ్యక్తులు విన్నట్లుగా సమాచారం. సదరు వ్యక్తి ఫోన్ కాల్ తో ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనసూర్యమ్మ ఆదివారం ఉదయం కూడా తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయమై అనసూర్యమ్మ బంధువులు శనివారం సాయంత్రం హాలియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదర్ మహిళ అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు చేసే క్రమంలో సీసీ ఫుటేజీల ఆధారంగా దేవరకొండ రోడ్డు లోని ఓ దుకాణంలోకి అనసూర్యమ్మ వెళ్లినట్లుగా నిర్ధారించుకున్నారు. ఈ విషయమై సదరు వ్యక్తులను విచారించగా అనుమానం రావడంతో ఆ వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. ఇది ఇలా ఉంటే శనివారం ఉదయం అనసూయమ్మ అప్పు కోసం వెళ్లిన సమయంలోనే హత్య చేసినట్లు పోలీసులు, బంధువులు అనుమానిస్తున్నారు. హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్సై బండి ప్రశాంత్, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో కలిసి పట్టణంలో పలు ప్రదేశాలను పరిశీలించారు. కాగా డాగ్ స్క్వాడ్ తిరిగిన ప్రాంతాలను పరిశీలించగా, మహిళ అదృశ్యమైన సదరు దుకాణం నుంచి స్థానిక నిర్మలా స్కూల్ వైపు న ఉన్న హాలియా వాగు వద్దకు వెళ్లి ఆగినట్లు తెలుస్తుంది. దీంతో సదరు మహిళ హత్యకు గురైనట్లు భావించిన పోలీసులు సదరు వ్యాపారి కుటుంబానికి చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అదృశ్యమైన అనసూయమ్మ ఆచూకీ కోసం హాలియా పోలీసులు విచారణను ముమ్మరం చేశారు.



## గాయత్రి మందిరానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంచిన ఎమ్మెల్యే

**భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త :**



ఎంతో శక్తి కలిగిన శ్రీ త్రిశక్తి మహా గాయత్రీ మందిరానికి సరైన రోడ్డు లేకపోవడంతో ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి డాల్ఫిన్ హోటల్ ముందు నుండి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతాన నాగేంద్ర స్వామి సహిత త్రిశక్తి మహా గాయత్రీ మందిరానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం తనకు లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల సహకారంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యజ్ఞాన గురూజీ, ఈ సందర్భంగా గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు భాస్కరరావు, జయంతి, దివ్యజ్ఞాన గురూజీ శారద, ఆకవరం రమేష్, పాదరాజు శ్యామ్, పాలెం కిషన్ రావు, సిహెచ్ రాజేశ్వరరావు, సిహెచ్ విశ్వేశ్వరరావు, తంగళ్ళపల్లి రవికుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, కూర వెంకటేష్, కూకడుగు సోమయ్య, పోతంశెట్టి మంజుల వెంకటేష్, కమిషనర్ రాజలింగం పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్స్ వల్ల మాలలకు అన్యాయం

**మాజీ ఎమ్మెల్సీ జూపూడి**

**మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త**



రిజర్వేషన్స్ లో రోస్టర్ పాయింట్స్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్రా వు అన్నారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానం పై మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సదస్సులో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవితో కలిసి ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వలన మాలల కు జరుగుతున్న అన్యాయన్ని వివరించడంతో పాటు వర్గీకరణకు మద్దతు తెలిపిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లగిరి కాంతయ్య, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హస్సేన్, ఎస్సీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, నిడుమనూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కామల్ల జానయ్య, రాష్ట్ర కార్యదర్శి బైరం నరసయ్య, నరేష్, రాము, బాలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు అభినందనీయం

**మునగాల, జనవరి 25, ప్రభాతవార్త**

: కంటి శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. మండల పరిధి లోని నరసింహా పురం గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ , కోదండ రామస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్రచికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేత్రాల పై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 250 మంది పాల్గొనగా అందులో 100 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని తెలిపారు. శస్త్ర చికిత్సలు



అవసరమైన వారిని లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రికి మంగళవారము, బుధవారం ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ కట్టకొమ్ము గూడెం సర్పంచ్ వేమూరి సతీష్. ఆర్లెగూడెం సర్పంచ్ సమత నాగరాజు. నర్సింహా పురం గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కంటి నిర్వాహకులు స్వాతి. స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్ ,ఒరుగంటి కిట్టు, యాదా సుధాకర్, వంగవీటి రంగారావు ,కొండ్లె రవికుమార్, బొగ్గరపు రామ్మూర్తి, సుధాకర్ , హనుమంతరావు , నరేందర్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పని చేస్తుంది

## కర్ల రాజేష్ కుటుంబానికి అండగా కాంగ్రెస్

**కోదాడ,జనవరి 25, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తుందని, రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులపై అసత్య ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, దళిత బిడ్డ మృతిపై శవరాజకీయం చేస్తున్నాడని, బేషరతుగా క్షమాపణ చెప్పి, వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ల రాజేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయం అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చునున్నట్లు తెలిపారు. కాగా కోదాడ నియోజకవర్గంలో గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి అక్రమాలకు నిలయంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం పై ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పారని, హద్దులు దాటి తన రాజకీయాల లబ్ధి కోసం శవరాజకీయాలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. చలో కోదాడ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎస్టి ఉద్యోగి నీ ఉద్దేశిస్తూ నీవు నా బూట్లు నాకావు అంటూ ఆ ఉద్యోగపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. కోదాడ నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు, షాడో ఎమ్మెల్యే పనితీరులపై ప్రజలు తీవ్రంగా స్పందించి నలమాద పద్మావతి రెడ్డి ని 60 వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నుకొని ప్రజలు నిరసన తెలిపారని



గుర్తు చేశారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు వేలాది కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని చూడలేక, కాంగ్రెస్ పార్టీపై, ఉత్తం దంపతులపై అసత్య ప్రచారం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త దీటుగా పనిచేస్తూ నిరంతరం ప్రజలతో అనుసంధానంగా ఉంటారని, అది చూసి ఓర్వలేక షాడో ఎమ్మెల్యేలంటూ తన ఉనికి కాపాడుకోవడానికి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు గంధం యాదగిరి, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు,బిసి నాయకులు ఈదుల కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, గుండపనేని నాగేశ్వరరావు,శివసుబ్బరావు డాక్టర్ బ్రహ్మం, నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, పిల్లుట్ల శ్రీనివాసరావు, పత్తిపాక కృష్ణ, జనార్ధన్, చావల్, భాయుజాన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు. సీఐపై నోరు జారిన బొల్లం మల్లయ్య యాదవ్.. నిరసన వ్యక్తం చేసిన ఎల్హెచ్పీఎస్ నాయకులు.... కోదాడ పట్టణ సీఐ శివశంకర్ పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసి గిరిజన, ఎస్సీ, ఎస్టీ వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కోదాడ పట్టణంలో ఎల్ హెచ్ పి ఎస్ గిరిజన నాయకులు నిరసన చేపట్టారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని రంగా థియేటర్ సమీపంలో బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీస్ అధికారిపై, పైగా ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి మాటలు మాట్లాడే వ్యక్తులు ప్రజా జీవితంలో ఉండే అర్హత కోల్పోయారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాజకీయ హోదా ఉందని చట్టాన్ని తుంగలో తొక్కడం సహించబోమని స్పష్టం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు. గిరిజనుల ఆత్మగౌరవంపై దాడి చేసిన ప్రతి ఒక్కరికి చట్టం గట్టి గుణపాఠం చెప్పాల్సిందేనని, పోలీస్ శాఖకు అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ఎల్హెచ్పీఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో కోదాడ పట్టణాన్ని హోరెత్తించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునగాల, జనవరి 25, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 2013 14 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధ్యాయులను మర్చిపోకుండా ఇలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కి ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయునికి మానసిక సంతృప్తి లభిస్తుందన్నారు. స్థిర పడ్డ వృత్తుల్లో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు.



సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు.ఈ క్రమంలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్ రావు, వీరబాబు, మధుసూదన్ రావు ఖాజా మొయినుద్దీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాంబవంతుని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఆలేరు, జనవరి 25, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మార్చి 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న జాంబవంతుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆది జాంబవ ధర్మ సమాజం రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ పిలుపునిచ్చారు . ఆదివారం కొలనుపాక గ్రామంలోని ఆది జాంబవ మఠం మాదిగల దేవాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కొలనుపాక మాదిగ మఠానికి సంబంధించిన ఆది జాంబవంతుల గుడిలో గతంలో రజాకార్లు ధ్వంసం చేసిన జాంబవంతుడి విగ్రహాన్ని ఇప్పటివరకు ప్రతిష్టించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పుడీ విగ్రహాన్ని జాంబవంతుల ధర్మ సమాజం, మురళి సంధ్య వైశ్య దంపతుల సహకారంతో ప్రతిష్టించనున్నట్లు వెల్లడించారు. ఈ మహత్తర కార్యక్రమానికి జాంబవ సమాజానికి చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కోఆర్డినేటర్: ఏకు తిరుపతి, ఉపాధ్యక్షులు: మోత్కూరి ఐలయ్య, చింత ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి: నల్ల నర్సింగరావు, కార్యదర్శులు: గ్యాదపాక బాలకృష్ణ, కందుల లక్ష్మి, పల్లెర్ల వెంకటేశం, సూర్య సత్యనారాయణ, మోత్కూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**తుర్కపల్లి ,జనవరి 25 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థి తొలి చుక్క స్వరూప భర్త అకాల మరణం చెందడంతో పూర్వ విద్యార్థులు 34,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి విద్యార్థిని అండగా నిలవరానికి నిర్ణయించి ఆమెకు మనో ధైర్యం కలిగించేలా పూర్వ విద్యార్థులు ఐక్యంగా ముందుకు వచ్చామని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## శాలివాహనులు రాజకీయంగా ఎదుగాలి.



**. ఆలేరు, జనవరి 25,ప్రభాతవార్త:**

శాలివాహనులు(కుమ్మరులు) రాజకీయంగా, సామాజికంగా, ఆర్థింగా ఎదుగాలని సంఘం మండల అధ్యక్షుడు గంగదారి సుదీరుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ. కుమ్మర్లు విద్య, వైద్య రంగాల్లో పోటీ పడి ఎదుగుతున్న స్ఫూర్తితో అన్ని రాజకీయ పార్టీల్లో బలమైన శక్తిగా ఎదాగలన్నారు. కుమ్మరుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకోవాలన్నారు. సంఘము ఐక్యంగా ఉంటేనే ఉండి మన హక్కుల సాధించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శనిగరం హరిష్, కోశాదికారి కొరుటూరి భిక్షపతి, ఇస్తారి, బాలరాజు, నర్సింహులు, ఉపేందర్, సత్తయ్య, సిద్దులు, శ్రవణ్, రాజు, పరమేష్, సతీష్, సాగర్, గణేష్, భాస్కర్, ఆంజనేయులు, సాయికిరణ్, శ్రీనివాస్, బాలస్వామి, రవి, రవీందర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతరకు పోటెత్తిన భక్తజనం



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

గత రెండు రోజుల నుండి నల్లబెల్లి మండలంలోని నాగరాజు పల్లె శివారు చింతలచెరువు మధ్య మేడారం జాతరకు పోటెత్తుతున్నారు.ఆదివారం మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు అనేకమంది భక్తులు చేరుకున్నారు.వనదేవతలను దర్శించుకుని తమ మొక్కలను సమర్పించుకున్నారు.జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణలు వన దేవతలకు, పగిడిద్దరాజు,జంపన్నలకు, ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు( బంగారం) బెల్లం ప్రసాదాన్ని వితరణ చేశారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జాతర చైర్మన్ పబ్బు రాజేష్‌తో పాటు సర్పంచ్ ఎరుకల లలిత రఘున, జాతర కమిటీ సభ్యులు, స్థానిక భక్తులతో పాటు సుదూరం నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దుగ్గొండి,జనవరి 25,ప్రభాతవార్త**

ఇటీవల దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు చనిపోయిన కీ.శే.చెక్క రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి సేవాదళ్ సభ్యులు హాజరై నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకి 3000రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సర్పంచ్ గోగుల శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మహ్మదాపురం ఉప సర్పంచ్ ఎద్దు పద్మ రాజు,సీనియర్ నాయకులు గోగుల ప్రకాష్ రెడ్డి,నాచినపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట స్వామి యాదవ్,నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,అఖేలి ప్రవీణ్,రెడ్డి సదయ్య,అశోక్,కుచన నాగరాజు,కోట నరేష్,పొన్నాల మైపాల్,వేములపెల్లి రమేష్,కాసర్ల మహేష్,పాలడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురంలో రెండు దుక్కిటేద్దులు మృతి

**చెన్నారావుపేట జనవరి 25 (ప్రభాతవార్త)**

చెరువులో పడి రెండు దుక్కెద్దులు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన అమిరెడ్డి జనయ్య అనే రైతుకు చెందిన చెందిన రెండు ఎడ్లు పొద్దంతా పొలం పనులు చేసే అన్నారు సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని ముత్యాలమ్మ కుంట చెరువులో పడ్డాయన్నారు వెంటనే స్థానికులు గమనించలేవు నీటిలో మునిగి చనిపోయాయన్నారు అన్నారు వీటి విలువ సుమారు ఒక లక్ష ఇరవై వేలు ఉంటుందన్నారు కాగా నిత్యం వ్యవసాయంలో పనికి ఉపయోగపడే రెండు ఎద్దులు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు వినిపించింది నష్టపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## జిల్లాకు ర్త్రాషస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల శిక్షణ సామర్థ్య పెంపువిభాగంలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారంకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అందుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి శనివారం ప్రకటించారు. ఇందులో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శిక్షణ సామర్థ్యపెంపు విభాగంలో ఈ అవార్డును దక్కించుకున్నారు.

## తల్లాడలో జాతీయ ఓటర్ల ర్యాలీ



**తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడలో ర్యాలి నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి ర్యాలీ బస్టాండ్ నుండి రింగ్ రోడ్డు మీదుగా పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ టి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధంతో దేశాన్ని శాశించవచ్చని, ఓటు విలువను విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ దామోదర ప్రసాద్, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, ఎఎస్ఓ మధు, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, బిఎల్ఓలు, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృక్షజాల అధ్యయనాలపై రవికి డాక్టరేట్




**తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త**

వృక్షజాలం వాటి సంరక్షణ, అవసరాలు ఆదివాసీల సాంప్రదాయాలు, వైద్య విధానాలతో ఉన్న అనుబంధాన్ని విశ్లేషిస్తూ చేసిన పరిశోధనలకు గాను భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పిహెచ్‌డి స్నాతకోత్సవ కార్యక్రమంలో మండల పరిధిలోని గొల్లగూడెంకు చొందిన గొల్లమందల రవికు డాక్టరేట్, గోల్డ్‌మోడల్ అందజేశారు. 2026 ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గోగినవారిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. డాక్టర్ అనిల్ సహస్ర బూదే చైర్మన్‌గా డాక్టర్ రూపా వాసుదేవన్ ఛాన్సెలర్ శ్రీభరత్ లాల్ మీనా, కె. నాగజ్యోతి కొరిపల్లి ఆధ్వర్యంలో పరిశోధనలకు గాను అవార్డును అందుకున్నారు. 2020 నుండి



2025 వరకు సాగిన సుదీర్ఘ పరిశీలనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ ప్రాంతాల వృక్ష వైద్య, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు, ఆదివాసీల జీవన విధానంలో వృక్ష సంపద పోషిస్తున్న కీలక పాత్రను రవి సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ పరిశోధన భవిష్యత్తులో జీవ వైవిధ్య సంరక్షణకు, స్థానిక సాంప్రదాయ జ్ఞాన పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని విశ్వవిద్యాలయాలో దోహదపడుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ మానవ జీవనానికి కావాల్సిన ఆహారం, ఔషధాలు, గృహోపకరణాలు, అనేక అటవీ ఉత్పత్తులు అడవుల ద్వారా లభిస్తాయని, మానవుడు తన దైనందిన జీవితంలో అడవులపై తీవ్రంగా ఆధారపడతాడని జిల్లాలోని వృక్ష సంపదను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. తనకు సహకరించి వైస్ ఛాన్సెలర్ డాక్టర్ కె. నాగజ్యోతి సహకారం అందించిన ఆంజనేయులు, విజయ, ఆసళ్ళ అప్పయ్యకు రవి కృతజ్ఞతలు తెలిపారు.

## మినీమేడారం జాతరను సందర్శించిన డీసీపీ

**చిల్పూర్, జనవరి 25 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం లింగంపల్లిలో ఈనెల 28, 29,30న జరిగే సమ్మక్క సారక్క జాతరను ఆదివారం డీసీపీ రాజమహేంద్రనాయక్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ బీమ్‌శర్మ, ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, సమ్మక్క సారక్క చైర్మన్ కందకొలు శ్రీనివాస్, బుచ్చిరాజు, కందకొలు బాలరాజు, రాజు, కమిటీ సభ్యులు గ్రామ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థి

**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త :**



స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2015-2017 విద్యా సంవత్సరంలో సీ.ఈ.సీ గ్రూప్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మోతె మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఉప్పల ఉదయ్ కేంద్ర ప్రభుత్వంలోని సిఆర్పిఎఫ్ విభాగంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు.ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణ గుట్ట సి ఆర్ పి ఎఫ్ గ్రూప్ సెంటర్ హైదరాబాద్ మెన్స్ క్లబ్ లో జరిగిన రోజ్ గార్ మేళాలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నాడు. ఉద్యోగం సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా, డాక్టర్ కొల్లు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శ్రీధర్,కాటమరాజు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ నూతన కమిటీకి ఘన సన్మానం..



**ఆలేరు, జనవరి 25,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులకు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ ఘనంగా సన్మానం నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు: భూపెల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి: కళ్లెపు శేఖర్ ఉపాధ్యక్షులు: కళ్లెపు పవన్ కళ్యాణ్, భూపెల్లి శ్రవణ్, కందుల నవీన్ కుమార్ సహాయ కార్యదర్శులు: నల్ల ప్రవీణ్, కళ్లెపు కరుణాకర్ సాంస్కృతిక కార్యదర్శి: బైరపాక కిరణ్ కార్యవర్గ సభ్యులు: పులిగిల్ల ప్రణీత్, భూపెల్లి కిరణ్, భూపెల్లి మహేందర్ ఈ కార్యక్రమంలో యువజన సంఘం మాజీ అధ్యక్షులు కళ్లెపు పెద్దరమేష్, ఎలగందుల వెంకటేశ్వర్లు, భూపెల్లి కేశవులు, భూపెల్లి రాజు, భూపెల్లి సామెలు, బట్టీకాడి శ్రీను, కళ్లెపు మహేందర్, బైరపాక కృష్ణ, కళ్లెపు శ్రావణ్ పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి 127 గజాల భూమి విరాళం

**తుర్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త**

మల్కాపురం గ్రామంలో మహిళ సంఘ భవన నిర్మాణానికి 127 గజాల



భూమిని చెరుకు తోట నరేంద్ర రావు విరాళంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు,వార్డు సభ్యులు , గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు

## అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం

**తుర్కపల్లి ,జనవరి 25 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం ఒగ్గు కథ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి దంపతులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి శ్రీశైలం, పెద్ద గురువయ్య, బాల గురవయ్య, గురు శ్రీశైలం, గురు సత్యనారి, గురువయ్య, బాలయ్య, గురు బాలరాజ్, దండ బోయిన రాజు, గోపాల్, ఎర్ర గురువు, పాండు గురవయ్య, జూపల్లి గౌరీనాథ్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు